

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త


## ఆల్ ఇండియా ఐఐటి ప్రవేశ పరీక్షలో 74 వర్యాంకు

### సాధించిన పువ్వాడి రామ్‌నిఖిల్



**ఆత్మకూరు జూన్ 1 ప్రభాతవార్త** ఆత్మకూరుకి చెందిన పువ్వాడి రామ్‌నిఖిల్ ఇండియా ఐఐటి ప్రవేశ పరీక్షలో 74 వర్యాంకు సాధించాడు. పువ్వాడి నాగేంద్ర ప్రసాద్ ,పువ్వాడి రూప కుమారుడు రామ్‌నిఖిల్ ఇండియా ఐఐటిప్రవేశ పరీక్షలో 74వ ర్యాంకు సాధించడపట్ల ఉపాధ్యాయులు, ఆత్మకూరులో వారి మిత్రులు రామ్‌నిఖిల్‌ని అభినందనలతో ముంచెత్తుతు న్నారు. రామ్‌నిఖల్ నానమ్మ పువ్వాడి చెంచయ్య,వరలక్ష్మమ్మ తమ మనముడు చదువులో ఇంత గొప్పస్దానం సాధించడం చాలా ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

## పెన్షన్ల పంపిణీ చేసిన కమిషనర్ వైఓ.నందన్



**నెల్లూరు కార్పోరేషన్, జూన్ 1 ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ. నందన్ ఎన్‌టిఆర్ సామాజిక భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని పురష్కరించుకుని 36 వ డివిజన్ శబరి శ్రీరామక్షేత్రం రోడ్డు మార్గం లోసోమవారం పర్యటించి లబ్ధిదారులకు పెన్సన్ మొత్తాలనుఅందజేశారు.నెల్లూరునగర పాలక సంస్థ పరిధిలో వందశాతం పెన్షన్లు పంపిణీ ప్రక్రియ పూర్తయ్యేలా ప్రతి ఒక్క సిబ్బంది కృషి చేయోలని కమిషనర్ సూచించారు.

## పొగాకు రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

### మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**మర్రిపాడు ,జూన్1,ప్రభాతవార్త:** పొగాకు రైతులు ఎదుర్కొంటున్న ధరల సమస్యలు, మార్కెటింగ్ ఇబ్బందులు పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామ నారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మర్రి పాడు మండలం డిసిపల్లి పొగాకు వేలం కేంద్రాన్ని స్థానిక రైతుతలో కలిసి మంత్రి ఆనం రామనారా యణరెడ్డి సందర్శించారు. రైతుల సమస్యలను తెలుసుకున్నారు. పొగాకు రైతులందరూ తమ ఇబ్బందులను మంత్రికి వివరించి గిట్టుబాటు ధర కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ పొగాకు సాగులో ఒక సంవత్సరం దిగుబడి వస్తే మరో సంవత్సరం వరదలు, కరువు, తెగుళ్ళు, వాతావరణ మార్పులు వంటి అనేక ప్రతి కూల పరిస్థితులు ఎదురవుతుంటాయని మంత్రి పేర్కొన్నారు. అలాంటి సందర్భాల్లో రైతులకు ప్రభుత్వం అండగా ఉండడం తన బాధ్యతగా భావి స్తోందన్నారు. పొగాకు రైతుల సమస్యలను ముఖ్య మంత్రి, వ్యవసాయ శాఖామంత్రి, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. ఇప్పటికే కేంద్ర ఆర్ధికశాఖామంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లేఖ వ్రాసినట్లు తెలిపారు. త్వరలో ఢిల్లీలో జరిగే సమావేశాల్లో పాల్గొని రైతుల సమస్యలను నేరుగా కేంద్ర ప్రభుత్వానికి వివరిస్తామన్నారు. పొగాకు కొనుగోళ్ళలో రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని కంపెనీలను కోరుతామన్నారు. చిన్న వ్యాపారులు కొనుగోలు చేసి పొగా కును పెద్ద కంపెనీలు అధిక ధరలకు కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో ఆ లాభాల్లో రైతులకు కూడా ప్రయోజనంచేకూరేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పొగాకు బోర్డు అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి రైతుల సమస్యలపై చర్చిస్తామన్నారు. పొగాకు నిల్వ , మార్కెటింగ్, ధరల స్థిరీకరణ అం శాలపై సమగ్ర నివేదిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు. రైతులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం తరపున అన్ని వి ధాల కృషి చేసి మంచి ధర కల్పించి రైతులు నష్ట పోకుండా ఆదుకుంటామని మంత్రి ఆనం రామానా రాయణరెడ్డి హామీ ఇచ్చారు. ఆ త్మకూరు ఎఎంసి చైర్మెన్ ఆరికట్ల జనార్ధన్‌నాయు డు,పొగాకు బోర్డు ఎఎస్ఎం.సునీల్‌కుమార్, పొ గాకు రైతు సంఘాల ప్రతినిధులు, రైతులు, వేలం కేంద్ర నిర్వహణాధికారి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సంక్షేమ ఒకవైపు.. అభివృద్ధి మరోవైపు

**: సిబిఎన్ కాలనీలో రూ.10 లక్షల పైప్‌లైన్ పనులకు శ్రీకారం**

**: ప్రభుత్వ పనితీరును వివరించిన ఎమ్మెల్యే**



**కొడవలూరు, జూన్ 1, ప్రభాతవార్త :** కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం గ్రామంలోని చంద్రబాబు నాయుడు కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న పైప్‌లైన్ పనులకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. గతంలో కాలనీవాసులు తమ తాగునీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఆమె, సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు నిధులు మంజూరు చేసి పైప్‌లైన్ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరి ష్కారమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామంలో ప్రభుత్వ భూములు ఎక్కడైనా ఆక్రమణకు గురై ఉంటే వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ ను ఆదేశించినట్లు తెలిపారు. అవసరమైతే రాష్ట్ర రెవెన్యూ మంత్రిని కలిసి సమస్యను పరిష్కరిస్తానని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లగా భావించి ముందుకు సాగుతోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను దశలవారీగా అమలు చేస్తున్నామని, అన్నదాత సుఖీభవ పథకాన్ని విజయవంతంగా అమలు చేశామని తెలిపారు. మెగా డీఎస్సీని పారద ర్శకంగా నిర్వహించి అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించామని, ప్రస్తుతం వారు ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్నారని చెప్పారు. డీఎస్సీ నిర్వహణపై వైఎస్సార్సీపీ నాయకులు అనవసర విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు. గతంలో రాజుపాలెంలో జరిగిన పరిణామాలు ప్రజలకు తెలుసునని, వాటిని గుర్తుంచుకుని తనకు భారీ మెజారిటీ అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు ప్రస్తావించిన దేవాలయ సమస్యను వారం రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే మహానాడును విజయవంతంచేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపి మండలపార్టీ అధ్యక్షుడు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, తహ శీల్దార్ కె.స్ఫూర్తిరెడ్డి, ఎంపీడీవో వెంకటసుబ్బారావు, తువ్వర ప్రవీణ్ కుమార్, కరకటి మల్లికార్జున్, మంది రమణారెడ్డి,మయూరి సిద్ధార్థ,బండికిరణ్ కుమార్, బాబి యోగానంద రెడ్డి, గరికపాటి రాజేంద్ర, బండి ప్రవీణ్ కుమార్, మం డల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.





## అర్హుల ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు

**- ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ**

**- ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేస్తున్న సంక్షేమ కార్యక్రమం**

**- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ పథకం సామాజిక భద్రతను బ లోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తోందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పేర్కొన్నారు. సోమవారం నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధిలోని 42వ డివిజన్, అమీన్ నగర్‌లో నిర్వహించిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, లబ్ధిదారుల నివాసాల వద్దకు వెళ్లి స్వయంగా పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా వితంతు పింఛన్ల కింద జి.రవణమ్మకు, ఎస్.కె. పర్వీన్‌కి ఒక్కొక్కరికి రూ.4,000 చొప్పున, అలాగే బెడ్ రిడెన్ పింఛన్ కింద ఎస్.డి. గౌస్ అహ్మద్‌కు రూ.15,000ను జిల్లా కలెక్టర్ అందజేశారు. అనంతరం కలెక్టర్ లబ్ధిదారులతో ముచ్చటించి వారి కుటుంబ పరిస్థితులు, అవసరాలను తెలుసుకున్నారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీసి, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలను పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పింఛన్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని, ఈ పథకాలు వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హుల జీవనోపాధికి ఆసరాగా నిలుస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, తదితరులు తదితరులు పాల్గొన్నారు.


## జూన్ 3న కుల్లూరు గ్రామంలో పల్లెవీక్షణం

4లో


## ప్రతి నెల 1వ తేదీ రాష్ట్రంలో పెన్షన్ల పండుగ

**- రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి "ఆనం"**



**మర్రిపాడు ,జూన్1,ప్రభాతవార్త:** ప్రతి నెల 1వ తేదీ రాష్ట్రంలో పింఛన్ల పండుగగా మారిపోయిందని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామ నారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మర్రి పాడు మండలం డిసిపల్లి గ్రామంలో ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పెన్షన్ల లబ్ధిదారుల ఇంటివద్దకు వెళ్ళి మంత్రి ఆనం పంపిణీ చేశారు. పండుగ వాతావరణంలో సాగిన కార్యక్రమంలో మంత్రి స్వయంగా లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్ళి పెన్షన్లు అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ప్రతి నెలా 1వతేదీ రాష్ట్ర వ్యాప్తంగా "పెన్షన్ల పండుగ"గా మా రింది న్నారు. రాష్ట్రంలో మొత్తం 62,47,538మంది లబ్ధిదారులకు 2,720.67కోట్ల విలువలైన పెన్షన్లు జూన్ 1వ తేదీ నాటికి పంపిణీ చేశామన్నారు. నెల్లూరు జిల్లాలో 2,90,009 మంది లబ్ధిదా రులకు 128.30కోట్లకు పైగా పెన్షన్లు అందజేస్తుండగా ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో 36,354 మందికి 16.22 కోట్ల విలువైన పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. మర్రిపాడు మండలం 376మంది లబ్ధిదారులకు 16.29లక్షల విలువైన పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. పేదలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందనే భరోసా కల్పించేందుకు ప్రతి నెల ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్ళి పెన్షన్లు పంపిణీ విధానంపై లబ్ధిదారులు పూర్తి సంతృప్తి వ్యక్తంచేస్తున్నారని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ డి.గంగాధర్, జనరల్ సెక్రటరీ బి.వెంకటనారాయణరెడ్డి, భీమవరం పిఎసిఎస్ అధ్యక్షుడు యర్రమల చిన్నారెడ్డి, డిఆర్‌డిఎ పిడి నాగరాజ కుమారి, ఆత్మకూరు ఆర్‌డిఓ బి.పావని, మర్రిపాడు మండల ఐకెపి ఎపిఎం బుజ్జమ్మ, సిసి మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వర్చువల్ మహానాడు పూర్తిస్థాయిలో విజయవంతం



**కోవూరు, జూన్ 1 ప్రభాతవార్త :** మంగళగిరి కేంద్ర పార్టీ కార్యాలయం ద్వారా ఇటీవల నిర్వ హించిన మహానాడు పూర్తిస్థాయిలో విజయ వంతం కావడం తమకెంతో సంతోషాన్ని ఇచ్చిందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాం తిరెడ్డి అన్నారు. కోవూరులోని టీడీపీ కార్యాల యంలో సోమవారం నియోజకవర్గ పరిధిలోని మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జులు, ఐటీడీపీ నాయకులతో ప్రత్యేక విజయవంతం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఈ వర్చువల్ మహాసభలో కోవూరు నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలిపేలా చొరవ తీసుకున్న మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చా ర్జులు, ఐటీడీపీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ రాను న్న ఎన్నికల్లో కోవూరు నియోజకవర్గంలో విజయభేరి మోగించాలని ఆకాంక్షించారు. సమాజంలో మహి ళలకు అన్ని విధాలుగా సమాన అవకాశాలు అందించాలన్న తపన తెలుగుదేశం పార్టీలో ఆనాటి దివంగత నేత ఎన్టీఆర్ నుంచి నేటి విద్యాశాఖ మంత్రి లోకేష్‌బాబు వరకు మూడు తరాలుగా కనిపిస్తుందన్నారు. ఎటువంటి పదవులు ఆశించకుండా పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ నాయకులను, కార్యకర్తలను మరిచే ప్రసక్తే లేదన్నారు. మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వంలో పెద్ద పీట వేసిందన్నారు. వర్చువల్ మహానాడు కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఎన్నాడెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, బుచ్చి మున్సి పల్ చైర్‌పర్స న్ సుప్రజ,, మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, నాపా వెంకటేశ్వర్లు నాయకుడు, శ్రీనివాసులు, ఏకొల్లు శివారెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, తదితరులు ఉన్నారు.

## మెగా డీఎస్సీ నిర్వహణలో భారీ అవినీతి



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 1, ప్రభాతవార్త** మెగా డీఎస్సీ నిర్వహణలో భారీ అవినీతి, అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో సోమవారం నెల్లూరులో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి, తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఇన్‌చార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తొలుతా వీఆర్‌సీ సెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం నాయకులు, యువత, నిరుద్యోగులతో కలిసి సోమవారం కలెక్టరేట్‌కు భారీ ర్యాలీగా చేరుకుని డీఎస్సీ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగుల్లో ఆశలు రేపిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాలయాపన చేసి, విడుదల చేయాల్సిన నోటిఫికేషన్‌ను ఆలస్యం చేసిందన్నారు. డీఎస్సీ ప్రక్రియలో అనేక తప్పులు, అవకతవకలు జరిగాయని, అర్హులైన అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. డీఎస్సీ నియామకాల్లో అధికారిక మెరిట్ లిస్ట్, సెలెక్టెడ్ లిస్ట్ ప్రకటించకుండా నేరుగా అభ్యర్థులకు మెసేజ్‌లు పంపారని, ఒకటి కంటే ఎక్కువ పోస్టులకు అర్హత ఉన్నవారికి కేవలం ఒక్క పోస్టు మాత్రమే కేటాయించారని విమర్శించారు. డీఎస్సీ ప్రక్రియపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసినప్పటికీ ప్రభుత్వం కోర్టుకు సైతం తప్పుడు సమాచారం అందించిందని ఆరోపించారు. నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందన్నారు.

**- స్పోర్ట్స్ కోటా జీవోలపై అనుమానాలు** స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్‌ను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచుతూ విడుదల చేసిన జీవో నెం.4, అలాగే పరీక్ష రాయకుండానే ఉద్యోగ నియామకాలకు అవకాశం కల్పించిన జీవో నెం.47పై తీవ్ర అనుమానాలు ఉన్నాయని కాకాణి పేర్కొన్నారు. 29 క్రీడలను 65 క్రీడలకు పెంచి ఫేక్ సర్టిఫికెట్లకు అవకాశం కల్పించారని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అయిన కలెక్టరేట్‌కు యువత, విద్యార్థులను అనుమతించకుండా పోలీసులు అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని కాకాణి మండిపడ్డారు. కేసులు పెట్టినా, అరెస్టులు చేసినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భయపడబోరని హెచ్చరించారు. మెగా డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉంది

### టిడిపి నాయకుడు జీలీల్ ఆహ్మద్



కోట,జూన్ 1 ప్రభాతవార్త దేశంలోని అత్యధికంగా పేద లబ్ధిదారులకు పింఛన్లుస్తున్నది ఏపీలో కూటమి ప్రభుత్వమేనని తెలుగుదేశంపార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షెక్.జలీల్‌అహ్మద్ అన్నారు. సోమవారం కోటమ్మ గుడి సమీపంలో కాలువ గట్టు కాలనీ వద్ద ఎన్టీఆర్ భరోసా పింఛనన్లు లబ్దిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జలీల్ ఆహ్మద్ మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ప్రతినెలా పెన్షన్లపంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వంలో పించను అందజేస్తున్నాయని పేర్కొన్నారు.గత ప్రభుత్వం పెన్షన్ రూ 1000పెంచడానికి ఐదేళ్ల సమయంతీసుకుంటే ..కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన మరో క్షణమే ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్‌ను ఏకంగా రూ 4000కు పెంచి పేద ప్రజల గుండెల్లో నిలిచిందన్నారు. దివ్యాంగులకు రూ 6000,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ15000 అందిస్తూ అండగా నిలుస్తున్నామని తెలిపారు.కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకుంటున్న తరణంలో జూన్ 12 నుంచి కొత్త పెన్షన్ల నమోదు ప్రక్రియ ప్రారంభం కానుందని జలీల్ ఆహ్మద్ చెప్పారు. మండల తెదేపా ప్రధాన కార్యదర్శి తిరుమలశెట్టి కోటీశ్వరరావు, సోషల్ మీడియా అధ్యక్షులు మధుబాబు ,సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్‌లో అర్జీలు స్వీకరించిన మేయర్




**నెల్లూరు కార్పోరేషన్, జూన్ 1 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కార వేదికలో నగరపాలకసంస్థ మేయర్ దేవరకొండ సుజాత అశోక్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. కార్యాయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారంజరిగిన ఈ కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ ప్రజల నుండి అందుకున్న ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటికి సంబంధించిన విభాగాల అధికారుల ద్వారా శాశ్వత పరిష్కారం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో విభాగాల వారీగా టిడ్కో హౌసింగ్ 17, టౌన్‌ప్లానింగ్ 7, రెవెన్యూ 1, ఇంజనీరింగ్ 10, ఆప్కాస్ 1, మొత్తం 36 వినతులను మేయర్ స్వీకరించారు. నెల్లూరు నగరపాలకసంస్థ డిప్యూటి కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రహంతుజానీ, ఈఈలు శేషగిరిరావు, అనీల్‌కుమార్, సిటిప్లానర్ రఘునాథ్‌రావు, ఆరోగ్యశాఖ అధికారి దినేష్ ఉద్యాన శాఖ అధికారి నరసింహరావు అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారులు సంతృప్తి చెందేలా సేవలు

**- నిర్దేశిత గడువు లోపల సమస్యను పరిష్కరం**

**- పరిష్కార వివరాలను అర్జీదారులకు తెలియ పరచాలి**

**- పరిష్కర వేదికకు 307 అర్జీలు - జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 1, ప్రభాతవార్త** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టర్ కార్యాలయంలో తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హిమాన్షు శుక్ల, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్, తెలుగు గంగ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు కేశవర్ధన్, వంశీ కృష్ణ, ఐటిడిఏ పిఓ శ్రీనివాసరావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణ కుమార్, ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో వచ్చే ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి తగు పరిష్కారాన్ని నిర్ణీత గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వహించకూడదని ఆయన అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వేరు వేరు సుదూర ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు మంచినీటి వసతి భోజన వసతి, ప్రథమ చికిత్స కేంద్రాన్నీ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేశారు.

– పరిష్కార వేదికకు 307 అర్జీలు సోమవారం జరిగే పరిష్కార వేదికలో మొత్తం 307 అర్జీలు రాగా దీంట్లో రెవెన్యూ 129, మున్సిపల్, పోలీస్ శాఖ 21, సర్వే 20, మొదలగు మరిన్ని ఉన్నాయి.

## 16 డ్రమ్ముల చికెన్ వ్యర్ధాలు పట్టుకున్న పోలీసులు



**సంగం జూన్ 1 ప్రభాతవార్త** చేపలగుంటలలో వేసేందుకు సంగంలో చికెన్ వ్యర్ధాల సరఫరా ఇటీవల మరింత ఎక్కువైపోయింది. అక్రమంగా చికెన్ వ్యర్ధాలను తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వాహనంలో ఉన్న 16 డ్రమ్ముల చికెన్ వ్యర్ధాలను పోలీసులు జెసిబి సహాయంతో పూడ్చిపెట్టారు. వాహనంపైన కేసు నమోదు చేశారు. ఇటీవల బుచ్చిరెడ్డిపాళెం, సంగం మండలాలలో చికెన్ వ్యర్ధాల రవాణా పుష్పా సిని మాలాగా కొనసాగుతుంది. పోలీసులు వీటిపైన మరింత నిఘా పెట్టాల్సిన అవసరం ఉంది.



## భర్తను హత్య చేసిన భార్య

### వివరాలు వెల్లడించిన సిఐ శ్రీనివాసరావు



**బుచ్చి జూన్ 1 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పోలినాయుడు చెరువులో హత్య జరిగిందని 30 వ తేది సమాచారం వచ్చిందని సిఐ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన ఎస్ఐ సంతోష్‌రెడ్డితో కలిసి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 30 వ తేది సమాచారం అందిన వెంటనే సంఘటనా స్దలానికి చేరుకోగా అక్కడ పఠాన్ నాగూర్ అనే వ్యక్తి ఇంటి వెనుక మృతి చెంది వున్నాడు.ఈవిషయంపై విచారిస్తే మృతుడు సోదరుడు గౌస్‌బాషా ఫిర్యాదు చేశారు. మా అన్నయ్యను బావమరది స్కూటర్‌పైన ఎక్కుంచుకొని వెళ్లి బెదిరించి మా అన్నయ్యను కొట్టి చంపి వేశారని ఫిర్యాదు చేయగా దానిని పూర్తి స్దాయిలోవిచారించామని అన్నారు.ఈహత్యకేసులో ముద్దాయిలు మస్తాన్ వలి, హనీపాను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టుకి హాజరు పరచడం జరిగింది. అక్క తమ్ముడ్ని అరెస్టు చేసి కోర్టుకి హాజరు పరచడం జరిగిందని ఆయన తెలిపారు.

## అభివృద్ధి-సంక్షేమంలో ఏపీ అగ్రగామి: సోమిరెడ్డి



**తోటపల్లి గూడూరు, జూన్ 1, ప్రభాతవార్త** అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లగా భావించి కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకంతో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నంబర్ వన్ స్థా నంలో నిలిచిందని, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని వరిగొండ గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఆయన, అనంతరం ఎస్సీ, ఎస్టీ కుటుంబాల ఇళ్లపై ఉచిత సోలార్ యూనిట్ల ఏర్పాటు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వరిగొండ పంచాయతీలో 817 మంది లబ్ధిదారులకు నెలకు రూ.36 లక్షలు, ఏడాదికి రూ. 4.32 కోట్లు పింఛన్ల రూపంలో అందిస్తున్నామని తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గంలోనే ప్రతి నెలా 38,030 మందికి రూ. 16.64 కోట్లు, ఏడాదికి దాదాపు రూ.200 కోట్లు పింఛన్లుగా అందుతున్నాయని చెప్పారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, దీపం గ్యాస్ కనెక్షన్లు, తల్లికి వందనం వంటి పథకాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. మీడియాతో మాట్లాడుతూ గత రెండేళ్లలో వరిగొండ పంచాయతీ పరిధిలో రూ.1.56 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, వరిగొండ–జంగాలకండ్రిగ లింక్ రోడ్డు కోసం రూ.3 కోట్లు కేటాయించామని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా రూ.108 కోట్లతో త్రీఫేజ్ విద్యుత్ లైన్ల పనులు, రూ.50.28 కోట్లతో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు సోలార్ యూనిట్ల ఏర్పాటు, రూ.68.95 కోట్లతో జలజీవన్ మిషన్ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. అభివృద్ధి పనులు వేగంగా సాగుతుండటంతో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు కూడా సమయం చాలడం లేదన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చేసిన ఆరోపణలను ఖండించిన ఆయన, ఇరిగేషన్ సహా అన్ని శాఖల్లో పారదర్శకంగా పనులు జరుగుతున్నాయని, బిల్లు చేసిన ప్రతి పనిని అధికారులు, సాగునీటి సంఘాల ప్రతినిధులు ఎప్పుడైనా చూపించేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వరిగొండ తెలుగుదేశం నేత కోడూరు చిన్న బాబిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమ్మి సురేంద్ర, మండల అధ్యక్షులు కోణతం రఘుబాబు, కెనాల్ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి. సాగునీటి సంఘాలు ఈదూరు బాబు నాయుడు, చింతా సీతారామయ్య, మన్యం మధుసూదన్ గౌడ్, మోచర్ల మధు, గంగపట్నం సుధీర్, కర్పూరం శ్రీనివాసుల రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అందరి కళ్లు జూన్ 4పైనే

**కోట, జూన్ 1 ప్రభాతవార్త :** కోట మండల అధ్యక్ష పదవికి ఈ నెల 4న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నిక జరగనుంది. ఇటు అధికార పార్టీలోను, అటు వైసీపీలోను ఇదే చర్చ నడుస్తోంది. అయితే వైసీపీ అభ్యర్థి ఎంపీపీగా ఎన్నిక కావాలంటే 8 మంది ఎంపిటిసి సభ్యుల మద్దతు కావాలి. సంఖ్యాపరంగా వైసీపీకి తొమ్మిది మంది ఎంపిటిసి సభ్యులు ఉన్నారు. ఈ నేపథ్యంలో అధికార పార్టీ వారు కోట మండల అధ్యక్ష పదవిని కైవసం చేసుకోవాలని నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ మేరకు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ గత మూడురోజుల క్రితం కోటలోని తెలుగుదేశం పార్టీ నాయకుడు నల్లపరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి నివాసంలో మండల నాయకులతో రహస్య మంతనాలు జరిపారు. దీంతో ఎలాగైనా ఎంపిపి పదవిని తామే కైవసం చేసుకుంటామని మండల నాయకులు ఎమ్మెల్యేకి భరోసా ఇచ్చినట్లు సమాచారం. ఆ క్రమంలోనే ఇప్పటికీ తిన్నెలపూడి వైసీపీ ఎంపీటీసీ సభ్యుని టిడిపి నాయకులు ఎక్కడికో తీసుకెళ్లినట్లు వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ విషయమై తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దిల గురుమూర్తి జిల్లా కలెక్టర్‌ను కలిసి కోట మండలంలో జరుగుతున్న అప్రజాస్వామ్యాన్ని వివరించినట్లు తెలిసింది. మొత్తంమీద మండల అధ్యక్ష పదవి ఇరు పార్టీల నేతల్లో ఉత్కంఠ రేపుతోంది. ఏ క్షణాన ఏ మలుపు తిరుగుతుందో నాయకులకు అంతు చిక్కడం లేదు. అయితే తెలుగుదేశం పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తూ, తమ అభ్యర్థే మండల అధ్యక్ష పదవిని సొంతం చేసుకుంటారని చెప్తున్నారు.

## ప్రధానోపాధ్యాయులుగా వీర రాఘవులు బాధ్యతలు స్వీకరణ



**వింజమూరు, జూన్ 1, ప్రభాతవార్త :** స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నూతన ప్రధానోపాధ్యాయులుగా గంగవరపు వీర రాఘవులు సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ప్రధాన ఉపాధ్యాయులుగా సేవలందించిన సిహెచ్ మాలకొండయ్య వయోపరిమితి తీరి పదవి విరమణ చేశారు. ఆయన స్థలంలో అదే పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (సైన్స్)గా పనిచేస్తున్న వీరరాఘవులకు విద్యాశాఖ ఉన్నతాధికారులు హెచ్‌ఎంగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సోమవారం పాఠశాల కార్యాలయంలో పదవి విరమణ చేసిన మాలకొండయ్య చేతుల మీదుగా వీర రాఘవులు నూతన బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వీరరాఘవులను పాఠశాల ఉపాధ్యాయ బృందం సిబ్బంది శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన ప్రధానోపాధ్యాయులకు బాధ్యతలు స్వీకరించిన వీర రాఘవులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి కట్టుబడి ఉంటారన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తాననిపేర్కొన్నారు. సహచర ఉపాధ్యాయులందరినీ సమన్వయం చేసుకుంటూ పాఠశాలలో విద్యార్థుల నమోదు (ఎన్‌రోల్‌మెంట్) సంఖ్యను పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. పాఠశాలలో నాణ్యమైన విద్యా బోధన అందిస్తూ విద్యార్థుల 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తామని చెప్పారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వెనక బడకుండా ఉండేందుకు కార్పొరేట్ స్థాయి విద్యాబోధన అందిస్తామన్నారు. విద్యార్థులను అన్ని రకాల కాంపిటేటివ్ పరీక్షలకు సిద్ధం చేసేలా ప్రత్యేక తరగతుల నిర్వహిస్తామని వివరించారు. అలాగే పాఠశాలల్లో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రతిరోజు పర్యవేక్షిస్తూ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. తన సహచర ఉపాధ్యాయుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో అద్భుతా ఫలితాలు సాధించి తీరుతామని ఆయన పేర్కొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి - వేతనాలు పెంచాలని ఆందోళన

**తోటపల్లి గూడూరు, జూన్ 1, ప్రభాతవార్త :** కృష్ణపట్నం పారిశ్రామిక ప్రాంతంలోని ఒక థర్మల్ విద్యుత్ కేంద్రంలో పనిచేస్తున్న కార్మికులు తమ వేతనాలు పెంచాలని, కార్మిక చట్టాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆందోళనకు దిగారు. విధులను బహిష్కరించిన కార్మికులు సంస్థ ప్రధాన గేటు వద్ద శాంతియుత నిరసన చేపట్టి తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు ఇప్పటికీ తక్కువ వేతనాలే అందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రతి సంవత్సరం వేతనాల పెంపు చేపట్టాలని, కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ వంటి సంక్షేమ సదుపాయాలు కల్పించాలని కోరారు. అలాగే రెగ్యులర్ గేట్ పాసులు, భద్రతా పరికరాలు, ఆహార భత్యం, రవాణా సౌకర్యాలు, పెట్రోల్ ఖర్చులు అందించడంతో పాటు ప్రతి నెల 7వ తేదీలోగా జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరిసర గ్రామాలకు చెందిన దళితులు, మత్స్యకారులు, బలహీన వర్గాల కార్మికులు అధిక సంఖ్యలో ఈ నిరసనలో పాల్గొన్నారు. తమ సమస్యలను యాజమాన్యం, కార్మిక శాఖ, రెవెన్యూ, పోలీసు అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పరిష్కారం లభించలేదని వారు పేర్కొన్నారు. సుమారు 400 మంది కార్మికులు పాల్గొన్న ఈ ఆందోళన ప్రశాంతంగా కొనసాగింది.

## డాక్టర్ శైలజకు జీవితకాల సభ్యత్వం



**కావలి, జూన్ 1 ప్రభాతవార్త :** కావలి విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం నందు సహాయ అచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ వేమూరి శైలజకు సొసైటిఆఫ్‌లైఫ్ సైన్సెస్, మధ్యప్రదేశ్ గౌరవ జీవిత సభ్యత్వను బహుకరించడం జరిగింది. జీవశాస్త్రరంగంలో విశేష పరిశోదనలు, జాతీయ, అంతర్జాతీయ సదస్సుల నిర్వహణ, పుస్తకాల ప్రచురణలో విశేషకృషి చేసినందుకు డాక్టర్ శైలజకు ఈ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొపెసర్ సిహెచ్.శ్రీనివాస్‌రాస్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అమెను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే చొరవతోత్రాగునీటి సమస్య పరిష్కారం



**వింజమూరు, జూన్ 1, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీలో నెలకొన్న త్రాగు నీటి సమస్యకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చొరవతో అధికారులు యుద్ధ ప్రాతిపదికన సమస్యను పరిష్కరిం చారు. బీసీ కాలనీలో గత కొన్ని రోజులుగా నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కాలనీ వాసులు సమస్యను పత్రికల ద్వారా అధికారుల దృష్టికి తీసుకె ళ్లారు.అధికారులు సమస్యను పరిష్కరిం చేందుకు బోరు వేసి మోటార్ అమర్చారు. తద్వారా డైరెక్ట్ పంపింగ్ ద్వారా నీటి సరఫరా చేయించారు. దీంతో సమస్య పరిష్కారం అయింది. నూతన బోరును ఎంపీడీవో కే శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో కే రామారావు, మండల దేశం కన్వీనర్ గూడా నర్సా రెడ్డి పట్టణ అధ్యక్షులు గురజాల గోపి, కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గురజాల వాసు, కొండపల్లి వెంకటేశ్వర్లు శ్రీనివాసులు నాయుడు, తాళ్లూరు మాధవ రమణయ్య, ఎన్నపల్లి పెంచలరావు, తిరుపతి ఆచారి ఆనంద్, గాలి శేషయ్య, తాళ్లూరు మురళి, కంచర్ల శ్రీను, మల్లికార్జున తదితరులు ఉన్నారు.

## పట్టణ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి



**కావలి, జూన్ 1 ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ కావలి 1వ పట్టణశాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు మంద కిరణ్‌కుమార్ నాయకత్వంలో సోమవారం ఆర్డీఓ కార్యాలయం,మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా విన్నపాలు వేదికలో పలు ప్రజాసమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ బిజెపి చేపట్టిన జనతా వారిది కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసకులుతున్నామని తెలిపారు. పట్టణ పారిశుద్ధ్య మెరుగుదల కోసం ప్రభుత్వం రూ.29,11కోట్లతోచేపట్టిన 30ఎంఎల్డి సామర్థంగల సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ మరియు డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. వర్షాకాలం సమీపిస్తున్నందున పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలన్నారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌లో ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాలిక రూపిందించాలని కోరారు. మున్సిపాలిటి పరిధిలోని 14, 15వార్డుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. 14వ వార్డులో హిందూ స్మశానవాటిక అభివృద్ధి మునుసూరులో మంచినీటి వసతి కర్నూలు, కుళాయిలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సన్నిగంటి సీనయ్య జిల్లా బిజెవైఎం కార్యవర్గ సభ్యులు పల్లపోతుల సాయిక్రిష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి గుడిపల్లి ప్రసన్నకుమార్, కార్యదర్శి మట్ట మల్లికార్జున, యువమోర్చా పట్టణ అధ్యక్షులు మేదరమెట్ల మణిదీప్, ప్రధాన కార్యదర్శి దేవర్లరాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పి4 స్ఫూర్తితో విద్యాదానం చేసిన డాక్టర్ శ్రీదర్ కుటుంబం



**కావలి, జూన్ 1 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టి పి4 స్ఫూర్తితో ఎమ్మెల్యే వెంకటక్రిష్ణారెడ్డి సూచనలతో పట్టణానికి చెందిన డాక్టర్ పామూరు శ్రీధర్, డాక్టర్ శివప్రసాద్ రాజల తల్లి స్వర్గీయ పామూరు ఉమ ఆశీస్సులతో నెలరోజులువ ఆటు 60మంది విద్యార్థులకు స్థానిక తుఫాన్ నగర్‌లోని సంయుక్త సేవా సంస్థలో ఉచిత సమ్మర్ స్పోకన్ ఇంగ్లీస్ తరగతులు నిర్వహించి సోమవారం ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.శ్రీదర్ మాట్లాడుతూ తన తల్లి స్వర్గీయ పామూరు ఉమ ఆశీస్సులతో విద్యాదానం చేయాలనే ఆలోచనలో ఈ క్లాసులను నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ స్పోకన్ తరగతులు ఎంతో చక్కగా నిర్వహించిన సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్రను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం డాక్టర్ పి4 కోఆర్డినేటర్ గుండెమడుగుల సత్యానందం, స్పోకెన్ ఇంగ్లీష్ కోచింగ్ ఉపాధ్యాయులు కళ్యాణ్‌లను సంస్థ ద్వారా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీనియర్ సభ్యులు ప్రసాదరావు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆక్వా రైతులకు వరం..



**కోట, జూన్ 1 ప్రభాతవార్త :** ఆక్వా రైతులకు కూటమి ప్రభుత్వం త్వరలో తీపి కబురు అందించనుంది. ఆక్వా జోన్, నాన్ ఆక్వా జోన్‌లతో సంబంధం లేకుండా సిఏఏ మత్స్యశాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకున్న రొయ్యల చెరువుల సాగుదారులకు కరెంటు రాయితీ వర్తింపచేయాలని నిర్ణయించింది. జూన్ నెల నుంచి అమలు చేయడానికి మత్స్యశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఐదేళ్లుగా రాయితీ కోసం ఎదురు చూస్తున్న రైతులకు లబ్ధి కలగనుంది. వైసీపీ ప్రభుత్వం 2021లో రొయ్యల సాగును ఆక్వా, నాన్ ఆక్వా జోన్‌గా విభజించింది. సర్వే పేరుతో ఏడాది పాటు ఏ రైతుకూ రాయితీలు ఇవ్వలేదు. 2022 ఏప్రిల్ నుంచి ఆక్వా జోన్ పరిధిలోని చెరువులు ఐదు ఎకరాల వరకు మాత్రమే యూనిట్ కరెంటును రూపాయిన్నరకే సరఫరా చేస్తూ ఆదేశాలిచ్చింది. దీనిపై నిరసన వ్యక్తం కావడంతో పరిమితిని పదెకరాలకు పెంచింది. నాన్ ఆక్వా జోన్ పేరుతో రాయితీని నిలిపివేసింది. అప్పటి నుంచి ఈ జోన్‌లోనే సాగుదారులు యూనిట్ కరెంట్‌కు రూ.6.50 నుంచి రూ.7కు పైగా చెల్లిస్తున్నారు. నెలకు రూ.12 వేలు చెల్లించేవారు. కరెంట్ బిల్లు కింద రూ.50 వేలు చెల్లించాల్సి వచ్చింది. బిల్లుల రూపంలో ఏడాదికి లక్షల్లో అదనపు భారం పడేది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జోన్లతో సంబంధం లేకుండా అర్హులైన రైతులందరికీ కరెంటు రాయితీని వర్తింప చేయాలని నిర్ణయించి, లబ్ధిదారులను గుర్తించడానికి సర్వే నిర్వహించింది. కోట మండలంలోని 513 హెక్టార్లలో ఆక్వా సాగవుతున్నట్లు మత్స్యశాఖ అధికారి రెడ్డి నాయక్ తెలిపారు. ఆ మేరకు ఆక్వా రైతులకు లబ్ధి చేకూరుతున్నట్లు తెలిపారు.

## ఉందిరైస్ మిల్లర్ యజమానులకు ఎస్ఐ కౌన్సిలింగ్



**బిట్రగుంట జూన్ 1పభాతవార్త:** బోగోలు మండలంలోని రైస్ మిల్లర్ లు రైస్ మిల్లుల నుండి వరి పొట్టు వాహనాలను ఎప్పుడు పడితే అప్పుడు బోగోలు సెంటర్ నుండి నడిపి ట్రాఫిక్ కు అంతరాయం కలిగించ వద్దని సదరు వాహనాలను ఉదయం 7 గంటల తరువాత రాత్రి 9 గంటల లోపు నడుప వద్దని బిట్రగు ంట ఎస్ఐ రామక్రిష్ణ సోమవారంరాత్రి అవగాహన కల్పించడం జరిగినది.

## గుంటూరు మహాధర్నాకు బయలుదేరిన పొగాకు రైతులు



**మర్రిపాడు ,జూన్1,ప్రభాతవార్త:** గుంటూరు టొబాకో బోర్డు కార్యాలయం ఎదుట సోమవారం పొగాకు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని రాష్ట్ర స్థాయి పొగాకు రైతుల సమహాధర్నాలో డిసిపల్లి పొగాకు బోర్డు పరిధిలోని అనినక్లస్టర్స్ నుండి పొగాకు రైతులు పాల్గొన్నారు. ఈ మహా ధర్నాలో డిసిపల్లి రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు మూలి వెంగయ్య, కార్యదర్శి చంద్ర నారా యణస్వామి, జాయింట్ సెక్రటరీ గంగినేని రవీంద్రబాబు, ఉపాధ్యక్షులు ఓబులురెడ్డి, శ్రీనివాసులురెడ్డి, పార్లపల్లి జనార్ధన్‌రెడ్డి, రాటకొండ రాములు, నరసింహారెడ్డి, బారెడ్డి వెంకటసుబ్బారెడ్డి, ఆరికట్ల శ్రీనివాసులు, క్లస్టర్ సభ్యులు, రైతు నాయకులు , 75మంది రైతులు పాల్గొన్నారు.

## మండలంలో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**అనంతసాగరం ,జూన్1,ప్రభాతవార్త:** అనంతసాగరం మండలంలోని గ్రామాల్లో సోమవారం ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా చిలకలమర్రి లో జిల్లా పార్లమెంట్ టిడిపి కార్యదర్శి మునగపాటి సునీత సుబ్బరాజు,ఉప్పలపాడులో వల్లూరు శ్రావణి, పడమటకంభంపాడులో కత్తి పెంచలయ్య, పలు గ్రామాల్లో నాయకులు ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## దారి ఏర్పాటు చేయాలంటు కోదంరామపురం ప్రజల వినతి



**బుచ్చి జూన్ 1 ప్రభాతవార్త :** ప్రస్తుతం పోలీస్ శాఖ వారు కోదంరామపురం పరిధిలో తాత్కాలిక గోడను ఏర్పాటు చేశారు. దీని వల్ల కోదండరామపురం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని 16 వవార్డు కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ,బిట్రగుంట నారాయణయ్య,కోదండరామపురం ప్రాంత ప్రజలు తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లుకి వినతి పత్రం సమర్పించారు. దీని వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాల నుండి ఎస్‌సి హాస్టల్ పక్కన ఈ దారి ఉండేదని ఎంపిడిఒ కార్యాలయానికి, ఎంఇఒ కార్యాలయానికి, వెళ్లేందుకు ఎంపిడిఒ కార్యాలయం వద్ద సభలు, సమావేశాలు నిర్వహించినా ఈదారినే వెళ్ళే వారు అని ప్రజలు తహసిల్దారుకి వినతి పత్రం సమర్పించారు. తహసిల్దారు ఆస్థలాన్ని పరిశీలించి చిన్నచిన్న వాహనాలు వెళ్లేందుకు 12 అడుగులు దారి చూపించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## 10వ వార్డులో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



**కావలి, జూన్ 1 ప్రభాతవార్త :** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు 10వ వార్డులో సోమవారం పెన్షన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 10వ వార్డులో నూతన పెన్షన్‌ను దావులూరి అమ్ములుకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా దావులూరి అమ్ములు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. పదవ వార్డులో టిడిపి ఇన్‌చార్జ్ వెల్లేరి వెంకట కిరణ్‌కుమార్ సచివాలయ సిబ్బందితో కలసి వార్డులోని లబ్దిదారుల ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్‌లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ



**కావలి, జూన్ 1 ప్రభాతవార్త :** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోమవారం మండల పరిధలోని చలంచర్ల గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ భాను మహేష్ ఆధ్వర్యంలో పొగాకు ఉత్పత్తుల వాడకంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భానుమహేస్ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల కారణంగా అనారోగ్యాల భారిన పడుతున్న వారిసంఖ్య పెరుగుతోందని తెలిపారు. పొగాకు ఉత్పత్తులు సేవించడం వల్ల కలిగే అనారోగ్యకారణాలను ప్రజలకు తెలియజేస్తూ ప్రతి ఏడాది పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. పొగాకు తీసుకోవడం వల్ల కలిగే అనర్థాలు గురించి ప్రజలకు వివరిస్తూ వారిలో చైతన్యం తీసుకురావడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎం కామేశ్వరి, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కోట శ్రీనివాసులురెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే



**కావలి, జూన్ 1 ప్రభాతవార్త :** కావలి 25వ వార్డు టిడిపి అధ్యక్షులు కోట శ్రీనివాసులురెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకొన్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి సోమవారం ఆయన నివాసానికి వెళ్ళి పరామర్శించి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకొన్నారు. వైద్యులు సూచించిన విధంగా జాగ్రత్తలు పాటిస్తూ పూర్తి విశ్రాంతి తీసుకోవాలని కోరారు. త్వరగా కోలుకొని మళ్లీ ప్రజాసేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. కుటుంబసభ్యులతో మాట్లాడి అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 25, 26వ వార్డుల టిడిపి ఇన్‌చార్జ్‌లు విక్రమ్ రెడ్డి, గంగినేని వెంకటేశ్వర్ నాయుడు, ఆలా శ్రీను, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాశీపాళెంలో మార్కెట్ పునురుధించండి జిల్లా కాంగ్రెస్‌నాయకులు వింజమూరి వెంకటేశ్వర్లు



**బుచ్చి జూన్ 1 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలోని కాశీపాళెంలో మార్కెట్‌ను పునరుద్ధించాలని జిల్లా సీనియర్ కాంగ్రెస్‌నాయకులు వింజమూరు వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు షేక్ షాహుల్ మాజీ ఎంపిటిసి సభ్యులు నరేంద్రబాబు, వైసిపినాయకులు భరత్ కలిసి కమీషనర్ చిన్నబాబుకి వినతి పత్రం అందజే శారు.ఈ సందర్భంగా వింజమూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతు, వవ్వేరు, కోనేటిమిట్ట ,హరిజనవాడ ప్రాంతాల ప్రజలు అత్తిపల్లి సుందరరామిరెడ్డి మార్కెట్‌కి వెళ్ళాలంటే రెండు కిలోమీటర్లు దూరం వెళ్లాలని వారు తెలిపారు.కాశీపాళెం ప్రాంతంలో మార్కెట్ నిర్మాణం చేస్తే ఈ ప్రాంతంలోని ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని వారు కమీషనర్‌కి విన్నవించారు.

## దెబ్బతిన్న సైడ్ కాలువలు గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందులు





**బిట్రగుంట, జూన్ 1, ప్రభాతవార్త :** బోగోలు మేజర్ పంచాయతీలో పాలకులు మారిన ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల పరిస్థితి మాత్రం మారడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేజర్ పంచాయతీలోని పలు ప్రాంతాలలో సైడ్ కాలువలు పూర్తిగా దెబ్బతిని ఉండటంతో వర్షాకాలం ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పలు ప్రాంతాల్లో కాలువల గోడలు విరిగిపడి ఉండటంతో మురుగు నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడింది. కొన్ని చోట్ల కాలువలు పూర్తిగా మూసుకుపోయి ఉండటంతో మురుగు నీరు నిల్వ ఉండి దుర్వాసనలు వెదజల్లడంతో పాటు దోమల పెరుగుదలకు కారణమవుతోంది.ముఖ్యంగా బోగోలు రాజా వీధిలోని సాగర్ డాక్టర్ హాస్పిటల్ సమీపం నుంచి ప్రారంభమయ్యే కాలువ, చేపల మార్కెట్ వద్ద ప్రారంభమయ్యే కాలువ, అలాగే కొండూసింగ్ వీధిలోని కాలువలు యాదవపాలెం గుండా ప్రవహించి రామాలయం మీదుగా పొలాల్లో ఉన్న పంట కాలువలోకి చేరుతాయి. గ్రామానికి కీలకమైన ఈ కాలువలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకోవడంతో మురుగు నీటి పారుదల సక్రమంగా జరగడం లేదని స్థానికులు చెబుతున్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి దెబ్బతిన్న కాలువలను మరమ్మతులు చేయడంతో పాటు మూసుకుపోయిన కాలువలను శుభ్రం చేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో కాలువల మరమ్మతులు అత్యవసరమని వారు అభిప్రాయపడుతున్నారు.

## తాగునీటి బోరు పక్కనే వ్యవసాయ బోరు వేశారయ్యా!

**కలిగిరి,జూన్01, ప్రభాతవార్త;** కలిగిరి మండలంలోని తెల్లపాడు అరుందతీ వాడలో ప్రజలకు ఉపయోగపడే తాగునీటి బోరు పక్కన వ్యవసాయానికి సంభందించినబో రు వేయడంతో తాగునీటి బోరులో నీరు రావడం లేదని తెల్లపాడు అరుందతీ వాడకు చెందిన కొందరు సోమవారం కలిగిరి మండల తాసిల్దారుకు విన్న వించుకున్నారు. అనంతరం ప్రభాతవార్తతో మాట్లాడుతూ ప్రభుత్వంవారు ప్రజలకు ఉపయోగకరంగా అరుందతీ వాడలో తాగునీటిబోరు వేయడం జరిగిందన్నారు. దానితో అక్కడ నీటి ఇబ్బందులు తొలగాయన్నారు. అయితే ఇటీవల తమ వాడకు చెందిన వ్యక్తి తమ వ్యవసాయానికి సంభదించి తాగునీటి బోరు సమీపంలో వ్యయసాయ బోరువేసి తమ పొలానికి నీటిని నడుపుకుంటున్నారన్నారు. ఆబోరు వేసినప్పుడల్లో తాగునీటి బోరులో నీరు రావడం లోదదన్నారు. అందువల్ల అరుందతీ వాడలో నీటి సమస్య ఏర్పడుతుందన్నారు. ఇదేవిషయం గత నెల 12వ తేదీన మండల తాసిల్దారుకు అర్జీ ఇవ్వడం జరిగిం దన్నారు.మండల సర్వేయర్ మరికొందరు అదికారులు వచ్చినా తమకు సరైన న్యాయం జరగలేదన్నారు. తమకు న్యాయం చేయాలంటూ మరలా తాసిల్దారును కలవడం జరిగిందన్నారు.

## నేత్ర పర్వంగా శ్రీ వెంకటేశ్వరి కళ్యాణ మహోత్సవం



**నెల్లూరు,జూన్1 ప్రభాతవార్తవిద్య :** నగరంలోని స్ధానిక బాలాజీనగర్, పద్మావతి నగర్‌లోని శ్రీ సాయి దర్బార్ (అద్దాల సాయిబాబా మందిరం) 21 వార్షికోత్సవ వేడకల సందర్భంగా సోమవారం స్ధానిక ఆలయంలో నిర్వహించిన శ్రీదేవీభూదేవీ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవం నేత్ర పర్వంగా సాగింది .ఇందు లో భాగంగా విశేష పుష్పాలంకరణ, ముత్యాల తలంబ్రాలు, వేద మంత్రోచ్చరణ, మంగళ వాయిద్యాలు, అన్నమయ్య సంకీర్తనలు, పండరీ భజనలు కోలాటాలతో స్వామివారి కళ్యాణాన్ని రమణీయంగా సాగింది. ఈ కళ్యాణోత్సవాన్నికి విచ్చేసిన భక్తులకు అందరికి స్వామి కళ్యాణ తలంబ్రాలు, ముత్యాలు ప్రసాదంగా అందించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో వేద పండితులు వేదగిరి ఫణిశర్మ, తారకేష్ శర్మలు పాల్గొని కళ్యాణాన్ని జరిపించారు. అనంతరం బోజన వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మధుసాయి, ఆలయ గౌరవ సలహాదారులు పాబోలు రామసుబయ్య, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో “డాక్టర్ కిషోర్స్ రత్నం” విద్యార్థుల విజయం



**నెల్లూరు,జూన్1 ప్రభాతవార్తవిద్య :** సోమవారం ఎన్‌టిఏ విడుదల చేసిన ఐఐటి,జేఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో నగరంలోని స్ధానిక డాక్టర్ కిషోర్స్ రత్నం జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచివజయకేతనం ఎగురవేశారు. జాతీయ స్థాయిలో డి.పునీత్ కుమార్314 వ ర్యాంకు, డి.ప్రణవి 935వ ర్యాంకు, బి.లక్ష్మీచైతన్య 2384 ర్యాంకు, ఇ.వెంకట భాస్కర్2597, కే.వెంకట జివితేష్ 3016, జివి.సాయి దీపక్5745, వి.గౌమత్‌రెడ్డి 29013, ర్యాంకులు సాధించి సత్తా చాటారు.ఈ సందర్భంగా స్ధానిక కళాశాలలో ర్యాంకర్లకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యాసంస్థల జిఎం రామూర్తి నాయుడు విద్యార్థులకు పుష్పగుచ్చాలను అందించి అభినందించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు తమ విద్యార్థులు జాతీయస్ధాయిలో ప్రతిభ కనపరచటం సంతోషంగా ఉందన్నారు. అలాగే 14మంది విద్యార్థులు ఎన్ఐటిలో సీట్లు సాధించటం గర్వకారణమన్నారు. తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించటం పట్ల విద్యాసంస్థల డైరెక్టర్లు డాక్టర్ కృష్ణకిషోర్, వాసంతి కిషోర్‌లు విద్యార్థులకు అభినందనలు తెలియజేయటం జరిగిందన్నారు. నిరంతర పర్యవేక్షణ, పటిష్టమైన షెడ్యూల్,రత్నం మాస్టార్ ఆశీర్వాదాలతో ఇంతటి విజయాలు సాధించటంజరిగిందన్నారు.ఈ కార్యక్ర మంలో అకడమిక్ అడ్వైజర్ నరసయ్యానాయుడు, నీట్ అకడమిక్‌హెడ్ రఘుపతినాయుడు, ప్రిన్సిపాల్ కేవిడి మనోజ్ కుమార్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫించన్ పెంపు ద్వారా పేదలను ఆదుకుంటున్న సియం



**రాపూరు,జూన్01ప్రభాతవార్త :** రాష్టంలో ఏన్టీఆర్ సామాజిక భద్రత ఫించన్‌లను నెలకు రూ. 4 వేల నుండి రూ. 15 వరకు వివిధ వర్గాల వారికి పెంచి రాష్టంలోని పేదలను ప్రతి నెల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్థికంగా ఆదుకుంటున్నట్లు రాపూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డి తెలిపారు. వెంకటగిరి ఏమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు సోమవారం రాపూరు మండలంలోని రాపూరు పంచాయితీ పరిధిలోని సైదాదుపల్లి, వెంకటేశ్వరపురం ఎస్టీ కాలనీలో యంపీపీ కుమ్మరిగుంట ప్రసన్నతో కలసి ఫించన్‌లను పంపిణీ చేశారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్టంలో ఫించన్‌లను రూ.4 వేల నుండి రూ. 15 వేల వరకు ఇస్తున్నట్లు చెప్పారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అపారమైన పాలనా అనుభవంతో రాష్టంలో అభివృద్ధి,పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ రాష్టాన్ని విజయపథంలో నడిపిస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో నాయకులు నల్లవడ్ల వెంకట రమణా రెడ్డి, బత్తిన శ్రీహరి రెడ్డి,బత్తిన శ్రీనివాసుల రెడ్డి, గడ్డం సంజీవ రెడ్డి, చిలకా ప్రసాద్ రెడ్డి,కూనిపోగు కన్నయ్య, సమయం ప్రసాద్, మాజీ సర్పంచ్‌లు చెన్ను పెంచల రెడ్డి, పైడిపూల చంద్రమోహన్, ఏటూరు నాగభూషణం రెడ్డి, ఏయంసీ డైరెక్టర్‌లు మందాటి చంద్రమోహన్, మాలేపాటి వెంకటరమణా రెడ్డి, సికిందర్,నాయకులు అహమద్, మండల మహిళా నాయకురాలు చిల్లూరు వెంకటరమణమ్మ, జ్యోతి,లక్కాకుల బాస్కర్, పెద్ద ఎత్తున పార్టీ నాయకులు,కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది వున్నారు.

## మంత్రి బాల వీరాంజనేయస్వామిని కలిసిన దార్ల



**కావలి, జూన్ 1 ప్రభాతవార్త :** సాంఘీక సంక్షేమ సచివాలయ వాలంటీర్లు సీనియర్ సిటిజన్ మంత్రి డోల బాల వీరాంజనేయస్వామిని సోమవారం కావలి పట్టణానికి చెందిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దార్ల శివకుమార్ ఒంగోలులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సాంఘీక సంక్షేమ వసతి గృహంలో మౌలిక సదుపాయాలు తదితర వసతుల గురించి చర్చించడం జరిగింది.

## 2,89వేలు పలికిన నాగమల్లీస్వరస్వామి ఆలయ భూముల వేలం





**కలిగిరి,జూన్01, ప్రభాతవార్త;** కలిగిరి,మండలం నాగసముద్రం గ్రామంలోని శ్రీ నాగమల్లేశ్వరస్వామి ఆలయ భూములు రికార్డు స్థాయిలో పాటలు జరిగాయి.సోమవారం స్వామివారి ఆలయ భూములు కు సంబందించిన ఎండోమెంట్ అధికారులు భూములకు సంబందిచిన మూడు సంవత్సర కాలనికి పాటలు నిర్వహించగా సంవత్సర కౌలు రు.2లక్షలా 89వేల రూపాయలు పలికాయి. వివరాలు ఇలా ఉన్నాయి. నాగసముద్రంలోస్వామి వారి ఆలయ భూములు 46.84 సెంట్లు భూములు ఉన్నాయి.ఈ భూములకు సంభందించి ఎండోమెంట్ అధికారులు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి భూములకు సంభందించి ఒక సంవత్సరకాలానికి రేటు నిర్ణయించి వేలం పాటలు నిర్వహిస్తారు. ఈక్రమంలో గత మూడు సంవత్సరాలక్రితం భూములకు సంభందించి సంవత్సరకాలానికి వేలం నిర్వహించగా అప్పట్లో 46.84 ఎకరాలకురు.1లక్షా 25వేలుపలకగా సోమవారం అదేభూములకు సంబందించి రైతులు పోటీలు పడి 2.89లక్షలకు పాడుకున్నారు. ఈకార్యక్రమంలో ఎండోమెంట్ అధికారులు బండి శాంతయ్య,కార్యనిర్వాణాధికారి,సిహెచ్ క్రిష్ణప్రసాద్ కోవూరుగ్రూప్ తెంపుల్స్‌లు నాయకులు చీమల తాతయ్య,నారాయణ, రమణయ్య, రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మిషన్ ట్రాన్స్‌ప్లాంటర్‌తో వరినాట్లు



**సైదాపురం, జూన్ 1, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కలిచేడు, తలుపూరు గ్రామాల్లో మిషన్ ట్రాన్స్‌ప్లాంటర్ ద్వారా రైతులకు అవగాహన కల్పించేందుకు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) ఆధ్వర్యంలో డెమో ద్వారా సోమవారం వరినాట్లు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ అధికారులు మాట్లాడుతూ ట్రాన్స్‌ప్లాంటర్ ద్వారా వరి వేయడం వలన ఒకే విధానంలో వరుసగా వరి నారు ఉండడంతో పాటు దిగుబడిలో కూడా వ్యత్యాసం ఉంటుందని తెలిపారు. అంతే కాకుండా కూలీల ఖర్చు తగ్గుతూ, తద్వారా పెట్టుబడి తగ్గి దిగుబడి పెరుగుతుందని అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. అంతే కాకుండా నీటి అవసరం కూడా కొంత మేర తగ్గుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ జేడీఏ బి.శ్రీదేవి, ఆత్మ పీడీ శారద, మండల వ్యవసాయశాఖాధికారిణి హైమావతి, సిబ్బంది పాల్గొన్నారు.

## అన్యమత ప్రచారం నిర్వహిస్తున్న షాపులను ఖాళీ చేయించిన పోలీస్, రెవెన్యూ అధికారులు



**గూడూరు, జూన్ 1, ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలోని ధర్మరాజు స్వామి షాపింగ్ కాంప్లెక్స్‌లో అన్య మత ప్రచారం నిర్వహిస్తున్న షాపును సీజ్ చేసిన సంగతి తెలిసిందే అధికారులు సోమవారం పోలీసు మరియు రెవిన్యూ అధికారుల సమక్షంలో పంచనామా నిర్వహించి షాపును ఖాళీ చేయించారు. గూడూరు పట్టణంలోని ద్రౌపతి దేవి ధర్మరాజు స్వామి షాపింగ్ కాంప్లెక్స్‌లోని సుబ్బారావు క్లినిక్‌లో అన్యమాత ప్రచారం నిర్వహిస్తుండగా కొంత మంది గుర్తించి సోషల్ మీడియాలో వీడియోలు రావడంతో అధికారులు వెంటనే షాప్‌ని సీజ్ చేశారు. సోమవారం రెవెన్యూ పోలీస్ అధికారుల సమక్షంలో షాపులోని సామాన్లు బయటకి తీసి ఖాళీ చేయించారు. ఈవో రవికృష్ణ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినందున షాపును ఖాళీ చేయించామని దీన్ని త్వరలోనే వేలంపాట ద్వారా హిందువులకు కేటాయిస్తామని మరల ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ శివకుమార్, సభ్యులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇంటిని కూల్చేసిన వారిపై చర్యలకు వినతి



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 1, ప్రభాతవార్త :** ఏఎస్ పేటలోని తన ఇంటిని కూల్చి రూ.15 లక్షలు నష్ట పరిచిన విషయంలో దౌర్జన్యకారులపై పోలీసులు చర్యలు తీసుకు కోరుతూ నెల్లూరు నగరంలోని సంతపేటకు చెందిన వెంకటరమణయ్య కలెక్టర్ హిమాన్షు శుక్లను కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం కలెక్టరేట్‌ను వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణయ్య మాట్లాడుతూ ఏఎస్పీ టలో మొగల్ మస్తాన్బిగ్ వద్ద నుంచి తాను 2015లో రేకుల ఇల్లు కొనుగోలు చేశానన్నారు. తర్వాత దానిని మరమ్మతులు చేయిస్తుండగా ఏఎస్పీటలోని పఠాన్ ఆయుజ్ఖాన్, గౌస్బాషా, రఫీ అనే వారు మరి కొంత మందితో కలిసి ఇంటి నిర్మాణాన్ని అడ్డుకున్నారన్నారు. ఇంటిలో ఉన్న రూ.50 వేలు దొంగతనం చేశారన్నారు. ప్రశ్నించిన తనపై దౌర్జన్యం చేశారన్నారు. తర్వాత కాలంలో ఇంటిని కూల్చేశారన్నారు. ఈవిష యమై పోలీసుల చుట్టూ తిరిగినా అవతలవారికి రాజకీయ పలుకుబడి ఉందన్న నెపంతో కేసు రిజిస్టర్ చేయలేదన్నారు. విచారించి చర్యలు తీసుకో వాలని కోరారు.

## కనుమరుగైన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 1, ప్రభాతవార్త** : నెల్లూరు నగరంలోని గాంధీ పార్క్‌లో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఎక్కడో మూల ఉంచారని, ఈ దుశ్చర్యను ఖండిస్తూ నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లని కలిసి సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ మాట్లాడుతూ నెల్లూరు నగరంలో ఎన్నో పార్కులు ఉన్నాయి కానీ నెల్లూరు నడి బొడ్డులో ఉన్న గాంధీ పార్క్ ఎంతో ప్రసిద్ధిగాంచింది ఎంతో పురాతనమైంది. ఈ పార్క్ లోపలికి ప్రవేశిస్తే మన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ఉండేది అయితే పార్కులు అభివృద్ధి చేస్తూ మన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఎక్కడ మూల ఎవరికి కనిపించని విధంగా ఉంచేశారు చాలా బాధాకరమైన విషయం జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని అగౌరవపరచడం మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే అధికారులు ఈ పార్క్ లోపల వచ్చి పరిశీలించి గతంలో ఎలా ఉండేదో యధావిధిగా మన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ప్రవేశ ద్వారం వద్ద ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అజీజ్, అహ్మద్ భాషా, సిపిఐ జిల్లాతో సమితి సభ్యులు షాజహాన్, నూరి, సనా, ఆబిద్, మున్వర్, షాకీర్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ శాఖ కార్యాలయం ఏర్పాటు చేయండి



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 1, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన జిల్లాలలో దివ్యాంగులు వయోవృద్ధుల హిజ్రాల సంక్షేమ శాఖ కార్యాలయంను ఏర్పాటు చేయాలని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా విజ్ఞప్తుల దినంలో జిల్లా దివ్యాంగుల విభాగం వైయస్సార్సీపి దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు చల్లా మోహన్ కలెక్టర్ హిమాన్షు శుక్లకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకల్యాలు గల వ్యక్తుల ప్రభుత్వ పథకాలను నమోదు చేసుకోవాలన్న ఉపకరణాలను పొందాలన్నా దివ్యాంగులకు ఈ కార్యాలయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పెంచల్ రెడ్డి పులిపాటి దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

– సిపిఎం రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంగపట్నం రమణయ్య



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 1, ప్రభాతవార్త :** జిల్లాలో రైతు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి గంగపట్నం రమణయ్య సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రాంగణంలో జరిగిన ప్రజా విజ్ఞప్తిల దినంలో కలెక్టర్ శుక్లకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ ద్వారా పొగాకును కేజీ 350కి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కంపెనీలను వేలంపాటల్లో పాల్గొనే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలన్నారు. తిరిగి వెనక్కి పంపించే విధానం రద్దు చేయాలన్నారు. ఒక టన్ను మేత ధర 20 రూపాయలు పెరిగితే రొయ్యలు ధర 40,000 తగ్గిందన్నారు. కాంప్లెక్స్ ఎరువుల రేట్లు తగ్గించాలని అందుబాటులో ఉంచాలని కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు పంట రుణాలు సబ్సిడీలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు షేక్ షాన్వాస్, ఏ రామ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహాల్లో దోమలు నివారణ చర్యలు



**పొదలకూరు, జూన్ 1, ప్రభాతవార్త:** కోలోకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పొదలకూరు పరిధిలోని లింగంపల్లి ఆరోగ్య ఉప కేంద్రంలోని సచివాలయం 3లో ఎస్సీ బాలికల, ఎస్సీ బాలుర, బీసీ బాలికల సంక్షేమ వసతి గృహాలలో జిల్లా వైద్య అధికారి ఆదేశాల మేరకు జిల్లా మలేరియా అధికారి సూచనల మేరకు డాక్టర్ కిరణ్ రిషిత ఆధ్వర్యంలో దోమలు నివారణ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ రిషిత మాట్లాడుతూ కీటక జనిత దోమలు నుంచి రక్షణ పొందడానికి ముందస్తు చర్యలలో భాగంగా ఏసీఎం 5 శాతం డబ్ల్యూపి పౌడర్‌ను ఎస్సీ బాలికల, బాలుర, బిసి బాలికల సంక్షేమ వసతి గృహాలలో, వారు నివసించే రూములలో, బాత్రూంలో పిచికారి చేయించామన్నారు. దీనివల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోదకాలు, జపనీస్ ఎన్ సెఫెలైటిస్ వంటి భయంకరమైన జ్వరాలు రాకుండా కాపాడుటకు ఇది ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకురాలు మస్తాన్, ఆరోగ్య సహాయకులు కామాక్షమ్మ, వెంకటేశ్వర్లు, అరుణ ఆశా కార్యకర్తలు లక్ష్మి, రమణమ్మ, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగుల జీవితాలతో ఆటలొద్దు



**నెల్లూరు వైద్యం, జూన్ 1, ప్రభాతవార్త :** డిఎస్సీ – 2025 పై అనవసర రాద్ధాంతం చేసి నిరుద్యోగుల జీవితాలతో వైకాపా చెలగాట మాడుతోందని టీడీపీ నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిధి దర్శి హరికృష్ణ మండిపడ్డారు. సోమవారం తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. యువతకు, నిరుద్యోగులకు మేలు జరగ కూడదన్న దుర్బుద్ధితో కుటిల యత్నాలు చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి వచ్చిన 150 రోజుల్లోనే మెగా డిఎస్సీని ప్రకటించి 16,347 పోస్టుల నియామక ప్రక్రియను విద్యాశాఖా మంత్రి నారాలోకేశ్ పారదర్శకంగా పూర్తి చేశారన్నారు. నాడు డిఎస్సీని అడ్డుకొనేందుకు కోర్టుల కెళ్లి విఫలమైన వైఎస్సార్సీపీ, నియామకాలు జరిగిన ఏడాది తర్వాత పసలేని ఆరోపణలతో గందరగోళం సృష్టించే కుట్ర పన్నుతోందని దుయ్యబట్టారు. పరిశ్రమల స్థాపనతో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుంటే ఓర్వలేక అక్కసు వెళ్లగక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతను మభ్యపెట్టి 2019లో గద్దెనెక్కిన జగన్ జాబ్ క్యాలెండర్ అమలును గలోకొదిలేశారని ఆరోపించారు. డిఎస్సీ నియామకాలకు సంబంధిన వివరాలను అధికారిక వెబ్ సైట్లో పెట్టినా నిరాధార ఆరోపణలు చేయటం సిగ్గు చేటన్నారు. ఏడాది కాలంగా ఉపాధ్యాయ ఉద్యోగాల్లో చేరి సంతోషంగా ఉన్న వారిన రోడ్డున పడేసి పైచాచికానందం పొందాలనుకోవడం జుగుప్సాకరం అన్నారు. వాళ్ల తీరు మార్చుకోకపోతే ప్రజల ఛీత్కారం మరోసారి చవిచూడక తప్పదన్నారు.

## ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీకరణ జరుగుతుంది రాష్ట్రాన్ని కష్టాల నుండి

### బయటకు తీసుకురాగల చాణక్యత చంద్రబాబుకు తప్ప మరొకరికి లేదు



**నెల్లూరు వైద్యం, జూన్ 1, ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలోని 48వ డివిజన్‌లో మెక్లెన్స్ రోడ్ నందు గల మాస్కట్ వీధిలో ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్లు తీసుకునే సమయంలో అవ్వ తాతల కళ్ళల్లో ఆనందం అంతా ఇంతా కాదని, వారికి పెన్షన్లు అందజేసేటప్పుడు ఎంతో తృప్తి చెందుతామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 50 లక్షల పైగా పింఛన్లు అందజేస్తున్నామని ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ 4 వేలు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుది అని కొనియాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత ఇబ్బందికరంగా ఉన్న పేదవారి సంక్షేమానికి ఎటువంటి లోటు రాకుండా చూస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రతి తెలుగుదేశం నాయకుడుని పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో భాగస్వామ్యంలో చేస్తున్నారని తెలిపారు. కష్టాల నుండి రాష్ట్రాన్ని బయటకు తీసుకురాగల చాణక్యత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తప్ప మరెవరికి లేదని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీకరణ జరుగుతుందని మావిగన్ రాష్ట్రానికి అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కరిముల్లా, ఇంతియాజ్, నౌషాద్, జాఫర్, జాఫర్ మొహిద్దీన్, కాలేషా, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులను సద్వినియోగం చేసుకోవాలి



(**కోవూరు, జూన్ 1 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు అవసరమైన, నాణ్యమైన బోధన అందిస్తున్నారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ సీనియర్ నాయకుడు వేగూరు సుబ్బానాయుడు న్నారు. కోవూరు మండలం వేగూరు పంచాయతీ వేగూరు కండ్రిగ, సీతారామపెఉరం గ్రామాల్లో సోమవారం బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన విద్యాకిట్లను అందజేయడమే కాకుండా బలవర్ధకమైన పౌష్టికాహారం, క్రీడా వసతి సమృద్ధిగా ఉన్నాయన్నారు. దీంతో పాటే మంచి ప్రావీణ్యం కలిగి శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో భోధన సాగుతుందని, ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు పూర్తిస్థాయిలో బలోపేతం అయ్యాయన్నారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మరింత పాఠశాలలను మరింత బలోపేతం చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఇటువంటి మంచి వసతులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం రెండు గ్రామాల పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు ఉన్నారు.

## 4న పోతిరెడ్డిపాలెంలో గ్రామ సభ



**కోవూరు, జూన్ 1 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వన్ మంత్ వన్ విలేజ్ నాలుగు గ్రామ సభల కార్యక్రమంలో భాగంగా కోవూరు మండలంలోని పోతిరెడ్డిపాలెం గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ పోతిరెడ్డిపాలెం గ్రామంలో జూన్ నెలలో నాలుగు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని, వీటిని ఆ గ్రామంలోని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా రైతులు తమ పొలాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే వాటిని అర్జీ రూపంలో గ్రామ సభకు తీసుకువస్తే వాటిని పరిశీలించి సకాలంలో పరిష్కరించేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ అవకాశాన్ని వారు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు.

## ప్రభుత్వ స్థలంలో షాపు నిర్మాణం

– గ్రీవెన్స్‌డేలో తహసీల్దార్‌కు అర్జీ





**కోవూరు, జూన్ 1 ప్రభాతవార్త** : కోవూరు మండలం గుమ్మలదిబ్బ కొత్త కాలనీ ప్రాంతంలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి కొంతమంది అద్దెకు షాపు కట్టేలా ప్రయత్నాలు చేస్తున్నారని, దీనిపై అధికారులు చొరవ తీసుకోవాలంటూ కొత్త కాలనీ గ్రామస్తులు సోమవారం గ్రీవెన్స్‌డేలో తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రహదారి పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలంలో కొట్లు నిర్మిస్తే ఈ దారి గుండా వాహనాలు పోయేందుకు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అధికారులు పరిశీలించి ప్రభుత్వ స్థలంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకుండా తగు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు స్పందించిన తహసీల్దార్ గ్రామ రెవెన్యూ అధికారి తగు సూచనలు జారీ చేశారు.

## పిల్లి వాగు వంతెనను నిర్మించండి..!



**దగదర్తి, జూన్ 1, ప్రభాతవార్త :** చవటపుత్తేడు నుండి శ్రీరామపురం వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న పిల్లివాగు వంతెన ప్రస్తుతం ప్రమాదకర పరిస్థితిలో ఉందని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కురిసిన భారీ వర్షాలకు వాగుపై ఉన్న వంతెన పూర్తిగా దెబ్బతింది. దీంతో అధికారులు మొక్కుబడి చర్యలు చేపట్టారు. ప్రస్తుతం వంతెన పక్క భాగంలో మట్టి కోతకు గురై గుంతలు ఏర్పడటంతో పాటు రక్షణ గోడలు లేకపోవడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి రోజు ఈ మార్గంలో రైతులు, విద్యార్థులు, గ్రామస్తులు రాకపోకలు సాగిస్తుండగా, వంతెన దెబ్బతిన్న పరిస్థితి ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో, వర్షాకాలంలో ప్రమాదం మరింత పెరిగే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వంతెనకు మరమ్మత్తులు చేపట్టి, రక్షణ గోడలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగే ముందే తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సహకారం.. ఉద్యోగులకు సౌలభ్యం

**కోట, జూన్ 1 ప్రభాతవార్త :** సహకార పరపతి సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీ అమలు చేసేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా హెచ్ఆర్ఎంస్ మాడ్యూల్‌లో ఉద్యోగుల వివరాలు నమోదు చేస్తున్నట్లు అధికారులు చెప్పారు. కంప్యూటరైజేషన్‌తో సొసైటీలలో లావాదేవీలన్నీ ఆన్‌లైన్‌లో జరుగుతున్నందున జవాబుదారీతనం పెంచాలన్నదే పాలసీ ఉద్దేశం. నెల్లూరు జిల్లాలో 78 సొసైటీలలో ఉద్యోగులు దీని పరిధిలోకి వస్తారు. ఉద్యోగులకు ఉమ్మడి సర్వీసు నిబంధనలు వర్తింపచేస్తారు. ఆర్థిక లావాదేవీలను బట్టి ఏ సొసైటీకి ఎంతమంది సిబ్బంది ఉండాలి, ఎంత వేతనం చెల్లించాలన్నది నిర్ణయిస్తారు. సిబ్బంది లేని చోట నియమిస్తారు. ఇప్పటివరకు సంఘాలే సిబ్బందిని సొంతంగా నియమించుకుంటున్నాయి. సరయిన విధానం లేక చాలామంది విద్యార్హత లేని వారు వచ్చేస్తున్నారు. ఇకపై డిగ్రీ, కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న వారికే ప్రాధాన్యత ఇస్తారు. రాత, భౌతిక పరీక్షల ఆధారంగా నియమిస్తారు. సొసైటీకి ఒక సిఇఒ, కార్యనిర్వాహక సహాయకుడు, సబార్డినేట్ ఉంటారు. ఉద్యోగ జీతభత్యాలతో పాటు డిఏ, హెచ్ఆర్ఏ, ఇంక్రిమెంట్లు అమలు చేస్తారు. ఐదేళ్ల నిండి సిఇఒలకు డివిజన్ స్థాయిలో బదిలీలు నిర్వహిస్తారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా తగు చర్యలు

– ఎస్పీ డా. అజిత వేజెండ్ల – రోడ్ సేఫ్టీ వారియర్స్‌పై పోలీస్ అధికారులతో ఎస్పీ అత్యవసర సమీక్ష



**నెల్లూరు క్రైమ్, జూన్ 1, ప్రభాతవార్త :** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను పూర్తిగా అరికట్టడమే ధ్యేయంగా పోలీసు యంత్రాంగం నడుం బిగించింది. రహదారి భద్రతపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రోడ్ సేఫ్టీ వారియర్స్ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని ఎస్పీ డా. అజిత వేజెండ్ల పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం నుండి ఆమె జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ అధికారులు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, స్టేషన్ హౌస్ ఆఫీసర్స్, ట్రాఫిక్ డివిజన్ పోలీస్ అధికారులతో ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేవలం చట్టాలు, జరిమానాలతోనే కాకుండా ప్రజల భాగస్వామ్యం తోడైనప్పుడే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. రోడ్ సేఫ్టీ వారియర్స్ బృందాల ద్వారా విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేస్తూ రహదారి భద్రతపై గ్రామ స్థాయి నుంచి విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించారు. రహదారి నిబంధనలు పాటించడం అనేది ఒక అలవాటుగా మారాలని, ప్రాణ నష్టాన్ని నివారించడమే పోలీసు శాఖ ప్రథమ ప్రాధాన్యతగా ఉండాలన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించని వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, మితిమీరిన వేగం, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి ప్రాణాంతక ఉల్లంఘనలపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పాఠశాలలు, కళాశాలలు, పరిశ్రమలతో పాటు గ్రామీణ ప్రాంతాలలో రహదారి నియమాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి, అక్కడ తగిన నివారణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రమాద సమయాల్లో ప్రాణనష్టం తగ్గించేందుకు అత్యవసర స్పందన వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్నారు. రంగంలోకి ఉన్నతాధికారులు జిల్లాలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సిహెచ్. సౌజన్య, ఎస్బీ డీఎస్పీ ధీరజ్ వినీల్, ఎస్బీ మరియు డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్లతో పాటు జిల్లా ట్రాఫిక్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తాం

– జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల



**నెల్లూరు క్రైమ్, జూన్ 1, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను సత్వరంగా పరిష్కరించడంతో పాటు, ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా విచారించి న్యాయం చేయాలని జిల్లా ఎస్పి డా. అజిత వేజెండ్ల సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా వినతులు పునరావృతం కాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పి ఇతర అధికారుల సమక్షంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి 128 ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల పట్ల ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని, ప్రజలతో మర్యాదపూర్వకంగా, జవాబుదారీతనంతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రతి పిటిషన్‌ను సమగ్రంగా విచారించి త్వరితగతిన పరిష్కరించాలని, బాధితులకు చట్టపరమైన న్యాయం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన పిర్యాది,తన కుమార్తె ఏప్రిల్ 21వ తేదీ నుండి నుంచి కనిపించడం లేదని ఆ విషయమై నవాబుపేట స్టేషన్‌లో కేసు నమోదు అయినట్టు, త్వరితగతిన తన కుమార్తె ఆచూకీ కనుగొని దానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని పిర్యాది కోరారు. వెంకటాచలం పోలీస్ స్టేషన్‌కు చెందిన పిర్యాది,తన భర్త తనని తిట్టి,కొట్టి వేదింపులకు గురిచేస్తున్నట్టు,విడాకులు ఇమ్మని బెదిరిస్తున్నట్టు, సదరు విషయమై అక్కడి స్టేషన్లో కేసు నమోదైనట్టు, దానిని రాజీ చేసుకోమని బెదిరిస్తున్నట్టు, విచారించి తగిన న్యాయం చేయమని ఫిర్యాది కోరారు. కలిగిరికి చెందిన పిర్యాది, నెల్లూరుకు చెందిన మందల రాజా అనేవ్యక్తి తన కుమారునికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని రూ.3,00,000లు తీసుకొని ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నట్టు,విచారించి న్యాయం చేయమని పిర్యాది కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్.పి.అడ్మిన్ సిహెచ్. సౌజన్య, టౌన్ ఏఎస్పీ దీక్ష , నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు, కావలి డీఎస్పీ వివి.రమణ కుమార్, మహిళా పోలీస్ స్టేషన్ సి.ఐ. సుబ్బారావు, పీసీఆర్ సీఐ భక్తవత్సల్ రెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వితంతువులకు కొత్తగా పెన్షన్లు పంపిణీ



**కొడవలూరు, జూన్ 1 ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పథకం కింద సోమవారం గుండాలమ్మపాలెం గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనలతో లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఇటీవల వితంతువులైన ఇద్దరు మహిళలకు కొత్తగా పెన్షన్లు మంజూరు చేసి పంపిణీ చేశారు. కోవూరు నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షుడు పల్లంరెడ్డి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లంరెడ్డి సుజిత్ కుమార్ రెడ్డి, గుండాలమ్మపాలెం సొసైటీ డైరెక్టర్ పల్లంరెడ్డి సాయి మోహన్ రెడ్డి, గ్రామ పార్టీ కార్యదర్శి దామవరపు మల్లికార్జున్, ఐటీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండూరు చంద్రశేఖర్, కొండూరు లోకేష్, బూత్ కోకన్వీనర్ కొప్పోలు చందు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 84 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి



**కోవూరు, జూన్ 1 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని పది పంచాయతీలకు సంబంధించి సోమవారం సర్వర్ సాంకేతిక లోపం కారణంగా 84 శాతం పింఛన్ల పంపిణీ జరిగిందని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి తెలిపారు. కోవూరు మండలంలోని పడుగుపాడు, ఇనమడుగు గ్రామాల్లో జరుగుతున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం సర్వర్ సాంకేతిక లోపం కారణంగా పింఛన్ పంపిణీ కాస్త ఆలస్యమైందన్నారు. అయినా కూడా సచివాలయం ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, జూన్ 1 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో సోమవారం ప్రాతఃకాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాధం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకి సేవ కార్యక్రమాన్ని శివభక్త బృందం ఆధ్వర్యంలో ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ సురేష్, సభ్యులు మోహన్, సుకుమార్, నాగరాజు, భక్తులు ఉన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కార్పోరేషన్ రుణాలు ఇవ్వాలి




**అల్లూరు, జూన్ 1 ప్రభాతవార్త :** ఎస్‌సి, ఎస్‌టి బడుగు వర్గాల వారికి కార్పోరేషన్ రుణాలు ఇవ్వాలని సోమవారం అల్లూరు తహశీల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్‌డే సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి ఆధ్వర్యంలో తహశీల్దార్ లక్ష్మినారాయణకు వినతి పత్రం అందజేసి కార్యాలయం వద్ద దర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్.మల్లి మాట్లాడుతూ చంద్రన్న ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు వస్తాయని ప్రజల ఆశించారని ఆచరణలో ప్రభుత్వం చొరవ చూపడం లేదని ఆపద్బాందవ భీమా, భూమి కొనుగోలు ప్రమాదంలో చనిపోతే ఐదులక్షలు ఇచ్చే పథకాలు వ్యవసాయానికి సంబంధించి కార్పోరేషన్ ద్వారా ట్రాక్టర్లు, ఆటోలు, ఇన్నోవా కార్లు గతంలో ఇచ్చారని తెలిపారు. అదే ప్రకారం ఇస్తారని ఆశించి చంద్రన్నకు విపరీతంగా ఓట్లు వేశామని తెలిపారు. కార్పోరేషన్ ద్వారా రుణాలు ఇవ్వకపోవడం వల్ల గ్రామాల మీద తండాల వ్యాపారస్తులు ప్రైవేటు ఫైనాన్స్ వారు రావడంతో ఇట్లు తనకాలు పెట్టు కోవాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. తద్వారా ఫైనాన్స్ వారికి గిరిజనులు బాకీలు చెల్లించకలేక వలస వెళ్ళాల్సిన పరిస్థితి వచ్చిందని కావున ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా విరివిగా రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో బాపట్ల సత్యవతమ్మ ఇండ్లరవి, నల్లబాయి ఇజ్రాయిల్ దగ్గిరాల భాస్కర్, దుగ్గిరాల చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే గ్రామాల్లో అభివృద్ధి పెన్షన్‌లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**గూడూరు, జూన్ 1, ప్రభాతవార్త** అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటు న్నామని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ ప్రజలకు హామీ ఇచ్చారు. గూడూరు మండల పరిధిలోని మేకనూరు గ్రామం లో వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్లను ఎమ్మెల్యే సునీల్ కుమార్ అందజేశారు. గూడూరు మండల పరిది లోని మేకనూరు గ్రామంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ వృద్ధులకు పెన్షన్లు అందజేసిన అనంతరం సుమారు 88 లక్షల రూపాయల వ్యయంతో చేస్తున్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వృద్ధులకు ఇచ్చిన హామీ మేరకు ప్రతి నెల ఒకటవ తేదీన వారికి పెన్షన్ స్వయంగా అందజేయడం జరుగుతుందని వివరించారు. గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలోని పలువురు వృద్ధులకు ఆధార్ కార్డులో తప్పుగా వయస్సు నమోదు అయ్యి ఉండడం వలన ఇబ్బందులు తలెత్తేయని తన దృష్టికి వచ్చిందని దీనిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆర్.వి.ప్రసాద్, ఎంపిడిఓ మధుసూదన్ రావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి, అమరేంద్ర, గొర్ల రమేష్, గొర్ల విజయ, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో కరుణ్య నియామకాలు




**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 1, ప్రభాతవార్త** వివిధ శాఖలలో విధులు నిర్వహిస్తూ అసువులు బాసిన ఉద్యోగస్తుల కుటుంబాలకుసోమవారం జిల్లా కలెక్టర్‌హిమాన్షు శుక్లా కారుణ్య నియామక ఉత్తర్వులను కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో అందజేశారు. ఆర్టీసీలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తూ మరణించిన కే.బాలయ్య కు మారుడు కే.వెంకట వర్మను డిజిటల్ అసిస్టెంట్‌గా పంచాయతీరాజ్ శాఖ కేటాయిస్తూ కారుణ్య నియామక పత్రాలను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఏపీఎస్‌ఆర్టీసీలో విధులు నిర్వహిస్తూ అసువులు బాసిన కే.వెంకట సుబ్బరాజు కుమారుడు కే. మహేష్‌కు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ గ్రేడ్ 2గా, ఉద్యోగ వసతికల్పిస్తూ కారుణ్య నియామకం పత్రాలను అందజేశారు.ఏపీఎస్‌ఆర్టీసీలో డ్రైవర్గా విధులు నిర్వహిస్తూ మరణించిన ఆర్.మనీ కుమారుడు ఆర్.కిరణ్‌కు వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌గా, సాంఘిక సంక్షేమ శాఖకు కేటాయిస్తూ కారుణ్య నియామక ఉత్తరులను అందజేశారు. కావలి ఏరియా ఆసుపత్రిలో ఎఫ్ఎన్ఓగా విధులు నిర్వహిస్తూ మరణించిన సిహెచ్.మరియమ్మ కుమారుడు జి.ప్రమోద్‌కు ఆఫీస్ అబార్డినేటుగా నియమిస్తూ పశుసంవర్ధ శాఖకు కేటాయిస్తూ సంబంధిత కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. జిల్లా వైద్య శాఖ అధికారి కార్యాలయంలో ఎంఓ హెచ్ఎస్‌గా విధులు నిర్వహిస్తూ మరణించిన పెంచల రావు భార్య వై.చంద్రకళకు ఆఫీసు సబర్డినట్టుగా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖకు కేటాయిస్తూ కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. కావాలి అగ్నిమాపక శాఖలో ఫైర్ మాన్‌గా విధులు నిర్వహిస్తూ మరణించిన ఎం. సుధాకర్ రావు కుమార్తె ఎం.మాధురికి జూనియర్ అసిస్టెంట్‌గా హెల్త్, మెడికల్ అండ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జూనియర్ అసిస్టెంట్‌గా నియమిస్తూ కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. కారుణ్య నియామక పత్రాలను సంబంధిత వారికి అందించిన తదుపరి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతలను పై అధికారుల సూచన మేరకు సక్రమంగా నిర్వహిస్తూ ఆయా శాఖల అభ్యున్నతికి సహకరించడంతో పాటు కుటుంబ విలువలను కాపాడుతూ జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సూచించారు.

## ఎలక్ట్రిక్ బస్సులతో పర్యావరణ పరిరక్షణ

**- ప్రజలకు మరింత మెరుగైన సేవలు - నెల్లూరు ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి**



**చేజర్ల, జూన్ 1, ప్రభాతవార్త** చేజర్ల మండలానికి ఆర్టీసీ బస్సుల రాకపోకలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం సోమవారం మండల కేంద్రమైన చేజర్లలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నెల్లూరు ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలక్ట్రిక్ బస్సుల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం డీజిల్ ధరలు విపరీతంగా పెరగడంతో ప్రభుత్వంపై ఆర్థిక భారం అధికమవుతోందని, మరో వైపు కాలుష్యం పెరిగి ప్రజలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రభుత్వాలు పర్యావరణ రహిత రవాణాకు ప్రాధాన్యత ఇస్తూ ఎలక్ట్రిక్ బస్సుల వినియోగాన్ని విస్తరించేందుకు చర్యలు చేపట్టాయని చెప్పారు. ఈ క్రమంలో తొలి విడతగా 1050 ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ మంజూరు చేసిందని, భవిష్యత్తులో మరిన్ని బస్సులు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఇప్పటికే తిరుమలలో కొన్ని మార్గాల్లో ఎలక్ట్రిక్ బస్సులు విజయవంతంగా నడుస్తున్నాయని తెలిపారు. అయితే ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణకు అవసరమైన ఛార్జింగ్ స్టేషన్లు, మౌలిక సదుపాయాల అభివృద్ధి అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని 14 డిపోలకు ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించగా, నెల్లూరు-2 డిపో నుంచి కూడా కొన్ని బస్సులు తరలించాల్సి వచ్చిందన్నారు. దీని వల్ల కొన్ని ప్రాంతాల్లో బస్సుల కొరత, రాకపోకల సమస్యలు తలెత్తిన మాట వాస్తవమేనని, వాటి పరిష్కారానికి ఆర్టీసీఅధికారులు కృషి చేస్తున్నారని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఆర్టీసీ సంస్థ లాభాల కోసం కాకుండా, పేద, మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన రవాణా సేవలు అందించడానికే పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రైవేటు బస్సుల యాజమాన్యాలు లాభదాయక మార్గాలను మాత్రమే ఎంచుకుని సేవలు అందిస్తే, ఆర్టీసీ మాత్రం గ్రామీణ ప్రాంతాలు సహా అన్ని మార్గాల ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సేవలు అందిస్తోందన్నారు. కొత్త ఉద్యోగ నియామకాలు జరగకపోయినా, ప్రస్తుతం ఉన్న సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహిస్తూ సంస్థను ముందుకు నడిపిస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజాహిత నిర్ణయాలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం మరింత పెరిగి ప్రజలకు సౌకర్యవంతమైన, కాలుష్య రహిత రవాణా సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న శ్రీశక్తి పథకం ద్వారా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారని, ఈ పథకం మహిళల ఆర్థిక భారం తగ్గించడంతో పాటు ఆర్టీసీ సేవల వినియోగాన్ని పెంచిందన్నారు. ఆర్టీసీ సేవల మెరుగుదల, ప్రయాణికుల సమస్యల పరిష్కారం, ఎలక్ట్రిక్ బస్సుల విస్తరణ వంటి అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన సూచనలు, అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని రవాణా సేవలను మరింత సమర్ధవంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి, ఆత్మకూరు డిపో మేనేజర్ శివ కేశవ్ యాదవ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల కృష్ణయ్య, టీడీపీ సీనియర్ నాయకుడు రావి పెంచలరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు గుండాల విజయభాస్కర్‌రెడ్డి, అధికారులు, నేతలు పాల్గొన్నారు.

## జెఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో సత్తాచాటిన నారాయణ విద్యార్థులు



**నెల్లూరు,జూన్1 ప్రభాతవార్త=విద్య** సోమవారం ఎన్‌టిఏ విడుదల చేసిన ఐఐటి,జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో నగరంలోని స్థానిక నారాయణ ఐఐటి అకాడమి విద్యార్థులు జాతీయ సాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి సత్తాచాటారు. జాతీయస్థాయిలో ఓపెన్ క్యాటగిరీలో 5,13,14, 5,16, వంటి ర్యాంకులతోపాటూ 392,509,934,954,1916, ర్యాంకులు కైవశం చేసుకన్నారు. నగరంలోని నారాయణ ఐఐటి అకాడమీ విద్యార్థులు ఓపెన్ క్యాటగిరీలో కుశాల్‌రెడ్డి 392వ ర్యాంకు, పి.అక్షయ వశిష్ట 509, జి.సాయి లిఖిత్934, శివకుశ్వంత్954, విష్ణు జ్ఞాతికారెడ్డి 1916, రామ్‌చరణ్2608, టి.లక్ష్మీ తేజ2744, కే.నిశిల్3589, యశ్వంత్‌రెడ్డి 3855, బిల్వానాధ్‌రెడ్డి 3945, మధుకర్ జస్వంత్4353, పి.రోహిత్4744, కే.చరణ్ 5127, హరీశ్వర్5682, ర్యాంకులు సాధించారు. స్థానిక కళాశాలలో విలేకరుల సమావేశం నిర్వ హించారు. నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డిఈ సందర్భంగా ర్యాంకర్లకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతు తమ విద్యార్థులు ఎప్పటి లాగానే ఐఐటి, జేఈఈ ల్లో జాతీయస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించటం సంతోషంగా ఉందన్నారు. 126మందికి పైగా విద్యార్థులు అడ్వాన్స్‌డ్‌లో అర్హత సాధించటం గర్వకారణమన్నారు. మైక్రో షెడ్యూల్స్, నిరంతర పర్యవేక్షణ, ఎర్రర్ అనాలసిస్, ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ తదితర అంశాలు తమ విద్యార్థులు ఇంతటి విజయాలు సాధించేందుకు దోహద పడుతున్నాయన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో పరీక్షలకు హాజరై య్యేలా తర్ఫీదునివ్వటమ తమ విజయ రహస్యమన్నారు. ర్యాంకర్లు మరిన్ని విజయాలు సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం మధుసూధన్‌రెడ్డి, మురళీకృష్ణారెడ్డి, శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ కామాక్షమ్మ,అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్‌ను కలిసిన గూటూరు



**కోవూరు, జూన్ 1 ప్రభాతవార్త :** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబును సోమవారం కోవూరు మండలం గంగవరం గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు గూటూరు శ్రీధర్‌నాయుడు కలిసి ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల జరిగిన వర్చువల్ మహానాడు పూర్తిస్థాయిలో విజయవంతం కావడం పట్ల అందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్న లోకేష్‌బాబును ఈ సందర్భంగా శ్రీధర్‌నాయుడు అభినందించారు.

## ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు

### బిజెపినాయకులు రోశిరెడ్డి



**బుచ్చి జూన్ 1 ప్రభాతవార్త** 44 సంవత్సరాలుగా పరిష్కారం కాని సాల్మన్‌పురం గ్రామానికి స్మశానం సమస్యను పరిష్కరించిన శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి బిజెపి సీనియర్ నాయ కులు రూరల్ మండల ఉపాధ్యాక్షులు రోశిరెడ్డి ధన్యవాదాలుతెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేఖర్లతో మాట్లా డుతు గ్రామంలో సశ్మానం సమస్యను చెప్పిన వెంటనే స్పందించి ఎంపి ,ఎమ్మెల్యే నిదుల కింద 10 లక్షల రూపాయాలు మంజూరు చేయించి వెంటనే పనులను ప్రారంభించినందుకు ఆయన ఎమ్మెల్యేకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. పెనుబల్లిలో బిజెపి ఎంపిటిసి విజయంసాధించి రికార్డు సాధించారనిఅన్నారు. అప్పట్లో ఎంపిటిసి నిదుల నుండి ఎంపిటిసి సభ్యులు 3 లక్షలు కేటాయిస్తామని చెప్పారని అయితే ఆమాట నెరవేర్చలేదని అన్నారు. ఎంపిటిసి సభ్యులు బిజెపి పార్టీకి చెందిన వారేనని ఆయన కూడా ఇలా చేయడం ఏమిటని ప్రశ్నించారు. బిజెపి అధిష్టానం ఇటువంటి విషయాలుపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఆయన కోరారు.

## సాగులో ఉన్న రైతులకు పాస్ పుస్తకాలు అందించాలి



**సైదాపురం, జూన్ 1, ప్రభాతవార్త** సైదాపురం మండలంలో జరుగుతున్న భూముల రీ సర్వేను వేగవంతంగా పూర్తి చేసి సాగులో ఉన్న రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించాలని జనసేన పార్టీ నాయకులు తహసీల్దార్ ఎం.సుభద్రను కోరారు. గ్రీవెన్స్ సందర్భంగా మండలంలోని పలు సమస్యలపై జనసేన పార్టీ నాయకులు తహసీల్దార్ సుభద్రను, ఎంపీడీవో ఎంవీ రామ్మోహన్‌రెడ్డిని సోమవారం కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామ్మోహన్‌రెడ్డిని కలిసి ప్రభుత్వ భవన నిర్మాణాలు, సామూహిక మరుగుదొడ్లు, మూగజీవాలకు రహదారుల వెంట తాగునీటి తొట్టెలు నిర్మాణాలు, సిద్దలయ్యకోనకు వెళ్లే మార్గంలో వీధిదీపాలు, మినరల్ ప్లాంట్లు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ రామ్మోహన్‌రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చింతలపల్లి రవీంద్రనాథ్, షేక్ షరీఫ్, ఊసా ప్రసన్నకుమార్ తదితరులు ఉన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ



సైదాపురం, జూన్ 1, ప్రభాతవార్త మండల కేంద్రమైన సైదాపురంలో ఎస్సై దుర్గాప్రసాద్ ఆయన సిబ్బందితో కలిసి ఆదివారం రాత్రి ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాలకు సంబంధించి ఉన్న పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు నాకాబంది కార్యక్రమంలో భాగంగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఏదైనా అనుమానస్పదంగా ఉన్న వస్తువులను పరిశీలించడం జరిగిందని ఆయన అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించామని తెలిపారు. మండలంలోని వాహనదారులు సరైన పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని లేని పక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై దుర్గా ప్రసాద్ హెచ్చరించారు.







## డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమానికి 8 ఫిర్యాదులు



**నెల్లూరు వైద్యం, జూన్ 1, ప్రభాతవార్త** నెల్లూరులోని విద్యుత్ భవన్ నందు నిర్వహించిన "డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ డివిజన్ల నుండి మొత్తం 8ఫిర్యాదులుఅందినట్లు జిల్లా విద్యుత్‌శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రం తెలిపారు.ఈ ఫిర్యాదులు ముఖ్యంగా విద్యుత్ అంతరాయం, లోవోల్టేజ్ సమస్యలు, విద్యుత్ పోల్స్‌ఏర్పాటు తదితర అంశాలకు సంబంధించినవిగా ఉన్నాయని తెలిపారు. విని యోగదారుల సమస్యలను వేగంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రతి సోమ వారం డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం నిర్వహించబడుతున్నదని, విని యోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చని తెలిపారు. జిల్లా నోడల్ ఆఫీసర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ శేషాద్రి బాలచంద్ర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (కమర్షియల్)మునీంద్ర, అసిస్టెంట్ ఇంజనీర్లు నరసింహరావు,తిరుపతయ్య,సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.




## కొత్త పెన్షన్లు పంపిణీ చేసిన వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్



**బుచ్చి జూన్ 1 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెంలో కొత్తగా మంజూరు అయిన ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లను వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్,పఠాన మహబూబాషా, పంపిణి చేశారు.ఈసందర్భంగా నస్రీన్ మాట్లాడుతు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన పెన్షన్లను కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశాలతో పంపిణి చేయడం జరిగిందని తెలిపారు.కొత్త పెన్షన్ అందుకున్న వారు ఎంతో ఆనందం వ్యక్తం చేశారని ఆమె తెలిపారు. కొత్తపెన్షన్లతోపాటు,రెగ్యులర్ పెన్షన్లు కూడా పంపిణి చేసి నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపినాయకులు పఠాన్ మహబూబాషా, కో ఆప్షన్ మెంబర్ దస్తగిరి, టిడిపి నాయకులు గులంరసూల్,సచివాలయం సిబ్బంది, కలిసి లబ్ధిదారులు ఇళ్ళవద్దకు వెళ్ళిపెన్షన్లు అందజేశారు.

## ఇంటి వద్దకే పెన్షన్.. లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ



**కొడవలూరు, జూన్ 1ప్రభాతవార్త:** కొడవలూరు మండలం నార్తు రాజుపాలెం గ్రామంలో సోమవారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఆమె స్వయంగా పెన్షన్లు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు తదితర అర్హుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని తెలిపారు. ప్రతి నెలా ఇంటి వద్దకే పెన్షన్ అందేలా చర్యలు చేపటడం ద్వారా లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమం అనే రెండు లక్ష్యలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీవో వెంకట సుబ్బారావు, మయూరి సిద్ధార్థ,తువ్వర ప్రవీణ్ కుమార్, బండి కిరణ్ కుమార్, కోవూరు వెంకీ, నక్క రమణయ్య, ఎస్.కె బాషి,బాబి మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్లోబల్ ఎన్విరాన్మెంట్‌పై వర్క్‌షాఫ్‌లో పాల్గొన్న కమిషనర్




**నెల్లూరు కార్పోరేషన్, జూన్ 1 ప్రభాతవార్త :** గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ ఆధ్వర్యంలో విజయవాడ లెమన్‌ట్రీ హోటల్‌లో రెండు రోజులు పాటు నిర్వహిసున్న వర్క్ షాపులో నెల్లూరు నగరపాలకసంస్థ కమిషనర్ వై.నందన్ సోమవారం పాల్గొన్నారు. గ్లోబల్ ఎన్విరాన్మెంట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్ నిర్వహణలో సస్టైనబుల్ సిటిస్ ఇంటిగ్రేటెడ్ ఆప్రోచ్ హైలెట్ ప్రాజెక్టుల నిర్వహణపై అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నారని కమిషనర్ తెలియజేశారు.

## జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఓవెల్ విద్యార్థుల ప్రతిభ



**నెల్లూరు,జూన్1 ప్రభాతవార్త=విద్య** ఎన్‌టిఏ సోమవారం విడుదల చేసిన ఐఐటి,జెఇఇ అడ్వాన్స్‌డ్2026 ఫలితాల్లో నగరంలోని స్థానిక మాగుంట లేఅవుట్‌లోని ఓవెల్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచి సత్తా చాటారు. ఎన్. ధనుంజయరెడ్డి 273 వ ర్యాంకు, కే.జోయల్ సుభాష్659, కేవికే.సిద్దార్థ687, వి.ధనుష్882, టి.సభిత సారోస్ ఏంజల్1063, దేవిడ్‌రాయల్2535, జి.ప్రణయ్2592, వై.సాయి సాత్విక్2655, సిహెచ్.రిషిక్3107, ఎమ్.మహిన్3390,వి.సాయి శంకరానంద్3440, ఓ.ప్రకాష్‌రెడ్డి3583, శశాంక్‌చౌదరి 3893, కే.ఎల్ సాయి గౌతమ్3975, ఆర్ . తేజిత 4303, దేవీప్రియ4774, సిహెచ్.వర్దన్‌రెడ్డి 5641 ,కే.నరసింహచాణక్య 6206, గణేష్8367, కే.అజయ్ కుమార్11123, ఎస్‌కే ఫఃజా 26797, జాతీయస్థాయిలో ర్యాంకులు కైవశం చేసుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు.విద్యాసంస్థల చైర్మన్ రంగిశెట్టి వేణు ర్యాంకర్లకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తమ విద్యార్థులు జాతీయస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించటం సంతోషంగా ఉందన్నారు. ఈ ఏడాది 21మంది విద్యార్థులు అడ్వాన్స్‌డ్‌లో అర్హత సాధించగం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో వీరు మరిన్ని విజయాలు సాధించాలని కోరారు.అనంతరం బాణా సంచా కాల్చి వారి ఆనందాన్ని పంచుకున్నారు.విద్యాసంస్థల సిఈఓ ఆర్.ప్రమీల, జిఎం.మహదేవయ్య, ఇడి బాలు, ఏజిఎం అఖిల్, షేక్.ఆయుబ్, సిబ్బంది సుధీర్, పి.రాము, రాఘురామ్, పాల్గొన్నారు.

## జూన్ 3న కుల్లూరు గ్రామంలో పల్లెవీక్షణం

**- అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను స్వయంగా పరిశీలించనున్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 1, ప్రభాతవార్త** గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలును క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల చేపట్టినపల్లెవీక్షణం కార్యక్రమం జూన్ 3వ తేదీన కలువాయి మండలంలోని కుల్లూరు గ్రామ పంచాయతీలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన వివిధ అభివృద్ధిపనులు,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును కలెక్టర్ పరిశీలించ నున్నారు. గ్రామ పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య కార్యక్రమాలు తదితర అంశాలను క్షేత్ర స్థాయిలో తనిఖీచేయనున్నారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, ఆరోగ్య కేంద్రం, రైతు సేవా కేంద్రం తదితర ప్రభుత్వ సంస్థలను సందర్శించి అందిస్తున్న సేవలపై సమీక్ష నిర్వహించనున్నారు. వివిధశాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాల పురోగతిని పరిశీలించి అవ సరమైన సూచనలు చేయనున్నారు. పల్లెవీక్షణం కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలతో కలెక్టర్ నేరుగా మమేకమై వారిసమస్యలను తెలుసుకుని,ఫిర్యాదులను స్వీకరించి తక్షణపరిష్కారానికి చర్యలు తీసుకోనున్నారు.

## పేదలకు మెరుగైన కంటి చూపే లక్ష్యం: ఎమ్మెల్యే



**కొడవలూరు, జూన్ 1, ప్రభాతవార్త :** పేద ప్రజల కంటి సమస్యలను తీర్చి వారి జీవితాల్లో వెలుగులు నింపడమే విపిఆర్ నేత్ర సంకల్పమని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అన్నారు. కొడవలూరు మండలం కమ్మపాళెంలో సోమవారం నిర్వహించిన విపిఆర్ నేత్ర కంటి వైద్య శిబిరాన్ని ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కలల ప్రాజెక్టుగా ప్రారంభమైన విపిఆర్ నేత్ర ద్వారా గ్రామాల వద్దకే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వెంటనే కళ్లద్దాలు అందజేస్తు న్నామని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం రెండు ప్రత్యేక మొబైల్ బస్సుల ద్వారా సేవలు అంది స్తున్నట్లు చెప్పారు. విడవలూరు మండలంలోని 15 పంచాయతీల్లో 7,273 మందికి కంటి పరీ క్షలు నిర్వహించి, 4,759 మందికి కళ్లద్దాలు అందజేసినట్లు తెలిపారు. కొడవలూరు మండలం లో ఇప్పటివరకు 3,022 మందికి పరీక్షలు నిర్వహించి, రెండు వేల మందికిపైగా కళ్లద్దాలు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా పేదల కోసంఈ సేవలు అందిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బందిని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీవో వెంకట సుబ్బారావు, స్థానిక నాయకులు బెల్లం వెంకయ్య నాయుడు, వెంకట నగేష్ బాబు, కె. కిషోర్ నాయుడు, నాపా బాలకృష్ణ, రమేష్, మల్లికార్జున్, అమరామయ్య, గోపి, కె.నాగేశ్వరరావు, కరుణాకర్, కొమ్మి విజయమ్మ, కోసినేని హరికృష్ణ, గడ్డం సుబ్బ య్య, బోయపాటి తులసి, రమణ, మాజీ ఎంపిటిసి పేరం అరుణమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడవిరాజుపాలెంలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

### ఇంటింటికివెళ్లి పెన్షన్ అందజేసిన కావలి ఎమ్మెల్యే



**కావలి, జూన్ 1 ప్రభాతవార్త :** కావలి అడవిరాజుపాలెంలో సోమవారం ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రష్ణారెడ్డి పాల్గొని ఇంటింటికి వెళ్ళి పెన్షన్‌లను లబ్దిదా రులకు పంపిణీ చేశారు. అనంతరం క్లీన్ స్వీప్ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని రహదారులు, కాలువలు, డ్రైనేజీలు, చెత్తసేకరణ ప్రాంతాలను పరిశీలించి పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులకు పలు సూచనలుచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఎన్‌టిఆర్ భరోసా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తుందన్నారు. అడవిరాజుపాలెంలో పెన్షన్ దారులకు పించన్లు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. అర్హులైన వారికి పించన్లు మంజూరు చేసి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పరిశుభ్రత విషయంలో ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఇంటిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే బాధ్యతను తీసుకుంటే పరిశుభ్రమైన కావలిని నిర్మించుకోగలమన్నారు. ప్రజాధర్బార్ కార్యక్రమంలో పాల్గొని గ్రామస్థుల నుంచి పలు సమస్యలపై తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశీస్సులతో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రావన్‌కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, పట్టణ ప్రధాన కారనయదర్శి జ్యోతిబాబురావు, 1వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ కొండ వెంకట్రావు, వార్డు అధ్యక్షుడు పులిమెట్ల వెంకటనారాయణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.